


epaper. aksharakalam. com

# అక్షరకలం

aksharakalam@gmail.com

తెలుగు దినపత్రిక

సంపుటి : 19 సంచిక : 128 | 29-07-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | published from Nalgonda, circulated throughout Telanagana state | పేజీలు : 12 వెల: రూ. 1.00

## బ్లాక్‌మెయిల్ కోసమే హైడ్రా: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

- హైడ్రా కమిషనర్ గా ఏవీ రంగనాథ్ ను తొలగించాలన్న హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్న కేటీఆర్
- హైడ్రా పేరుతో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని ఆరోపణ
- కాంగ్రెస్ నేతల నివాసాలను ఎందుకు కూల్చడం లేదని ప్రశ్న

**అక్షరకలం హైదరాబాద్:** హైడ్రా కమిషనర్‌ను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు రాష్ట్రం రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా

– మిగతా2లో...



## తెలంగాణ టీవీ అవార్డులకు పీవీ పేరు? మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రకటన

- తెలంగాణ టీవీ అవార్డులపై ప్రభుత్వం కసరత్తు
- అవార్డులకు పీవీ పేరు పరిశీలన
- సీఎం రేవంత్‌తో చర్చించి తుది నిర్ణయం
- లోగో, కేటగిరీలపై సమీక్ష
- పారదర్శక ఎంపికకు మంత్రి ఆదేశాలు
- బుల్లితెర వర్గాల్లో హర్షం

2



# 11.56 లక్షల ఇళ్లను కేటాయించండి

## ● శివరాజ్ సింగ్ చౌహాన్ తో రేవంత్ రెడ్డి భేటీ..

- గత ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణ రంగం నిర్లక్ష్యానికి గురైందని కేంద్ర మంత్రికి తెలిపిన రేవంత్
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధి హామీ జాబితాలో చేర్చాలని విన్నపం
- గ్రామీణ కుటుంబాలను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలన్న సీఎం

**అక్షరకలం హైదరాబాద్:** గ్రామీణ కుటుంబాలను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకాన్ని విస్తరించాలన్న సీఎం ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో ప్రత్యేకంగా సమావేశమ య్యారు. ఈ భేటీలో రాష్ట్రానికి చెందిన పలు కీలక గ్రామీణాభివృద్ధి అంశాలు, గృహ నిర్మాణం, ఉపాధి హామీ పథకాల విస్తరణపై సుదీర్ఘంగా చర్చించారుగత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గ్రామీణ గృహనిర్మాణ రంగం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి రేవంత్ వివరించారు. ఈసారి నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు 'ప్రధాని ఆవాస్

– మిగతా2లో...

## నేర చరిత్ర లేని వారిపై చర్యలు వద్దు.. విద్యార్థుల ఆందోళనలపై సుప్రీం కీలక ఆదేశాలు

-విద్యార్థుల ఆందోళనలపై సిట్ కు దిశానిర్దేశం
-అదుపులో ఉన్న మైనర్లను విడుదల చేయాలని ఆదేశం
-ఎలక్ట్రానిక్ ఆధారాలు భద్రపరచాలని సూచన
-కేంద్రం, ఏడు రాష్ట్రాలకు నోటీసులు
-కేసు విచారణ వచ్చే వారానికి వాయిదా

అక్షరకలం న్యూఢిల్లీ :



2




- పీఓకే ఎన్నికలు కంటితుడుపు చర్యేనన్న భారత్
- అక్రమ ఆక్రమణను కప్పిపుచ్చుకునేందుకే ఈ నాటకం
- జమ్ముకశ్మీర్, లడక్ భారత్‌లో అంతర్భాగమని పునరుద్ఘాటన
- తొలి దశ పోలింగ్‌లో రిగ్గింగ్ జరిగిందని పీపీపీ ఆరోపణలు

2

# పీఓకే ఎన్నికలు...

## పాకిస్థాన్‌పై భారత్ ఘాటు విమర్శ

## హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు.. ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం
- హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ అని వెల్లడి
- ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ

హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తక్షణం విధుల నుంచి తప్పించాలంటూ హైకోర్టు వెలువరించిన ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ ఉత్తర్వులను సమీక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని, ఆ సంస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం

– మిగతా2లో...



## తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే: రాంచందర్ రావు

- తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం అవుతోందన్న రాంచందర్ రావు
- చదువుకున్న యువత పార్టీలో చేరుతున్నారని వెల్లడి
- సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వ్యాఖ్య

2

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## శివరాజ్ సింగ్ చౌహాన్ తో రేవంత్ రెడ్డి భేటీ..

## 11.56 లక్షల ఇళ్లను కేటాయించాలని విన్నపం

-మొదటి పేజీ తరువాయి

తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లను కేటాయించాలని కోరారు. అదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఉపాధి హామీ (VB-G RAM-G) జాబితాలో చేర్చి, దానిద్వారా లబ్ధిదారులకు 90 రోజుల పాటు పని కల్పించి ఆర్థిక భరోసా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ౹రోవైపు, ఎల్‌నినో ప్రతికూల పరిస్థితుల వల్ల దెబ్బతింటున్న గ్రామీణ కుటుంబాలను, రైతులను ఆదుకునేందుకు ఉపాధి హామీ పథకం పరిధిని విస్తరించాలని రేవంత్ రెడ్డి కోరారు. కూరగాయల పందిళ్లు, పశుగ్రాస ప్లాట్ల పెంపకం, మల్బరీ తోటలు, పట్టు పురుగుల పెంపక షెడ్ల నిర్మాణాలతో పాటు భూముల అభివృద్ధి, నీటి సంరక్షణ పనులను ఈ పథకం కింద అనుమతించాలని కోరారు. అలాగే ప్రకృతి వైపరీత్యాల వల్ల దెబ్బతిన్న వ్యవసాయ భూముల పునరుద్ధరణ పనులను కూడా ఇందులో చేర్చి, రైతాంగానికి, గ్రామీణ ఉపాధి రంగానికి కేంద్రం తగిన సహాయసహకారాలు అందించాలని విన్నవించారు

## నేర చరిత్ర లేని వారిపై చర్యలు వద్దు..

## విద్యార్థుల ఆందోళనలపై సుప్రీం కీలక ఆదేశాలు

-మొదటి పేజీ తరువాయి

నీట్-యూజీ 2026 ప్రశ్నపత్రం లీక్ ఆరోపణలపై దేశవ్యాప్తంగా జరిగిన విద్యార్థుల ఆందోళనల సందర్భంగా పోలీసుల బలప్రయోగం, పోలీసులపై జరిగిన దాడులపై స్వతంత్ర దర్యాప్తు అవసరమని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై రిటైర్డ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపింది. అలాగే నేర చరిత్ర లేని విద్యార్థి నిరసనకారులపై తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎలాంటి బలవంతపు చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. పిటిషనర్ల ఆరోపణలు ప్రాథమికంగా స్వతంత్ర, నిష్పాక్షిక దర్యాప్తు అవసరాన్ని సూచిస్తున్నాయని పేర్కొంది. ఈ అంశంపై కేంద్రంతో పాటు అసోం, బీహార్, కేరళ, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. ఆందోళనల సందర్భంగా అదుపులోకి తీసుకున్న మైనర్లను వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కేవలం నిరసనల్లో పాల్గొన్నారనే కారణంతో అరెస్టు చేసిన లేదా అదుపులో ఉంచిన విద్యార్థులకు నేర చరిత్ర లేకపోతే వారిని కూడా విడుదల చేయాలని స్పష్టం చేసింది. అయితే క్రిమినల్ నేపథ్యం ఉన్న వారికి ఈ రక్షణ వర్తించదని పేర్కొంది ఆందోళనలకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు, డ్రోన్ వీడియోలు, బాడీ కెమెరా రికార్డింగులు, వైర్‌లెస్ కమ్యూనికేషన్ వివరాలు, పీసీఆర్ లాగ్‌లు సహా అన్ని ఎలక్ట్రానిక్ ఆధారాలను భద్రపరచాలని ధర్మాసనం ఆదేశించింది. విద్యార్థుల వ్యక్తిగత సమాచారం, డిజిటల్ డేటాను కూడా భద్రపరచాలని, అయితే ప్రస్తుతానికి వాటిని బహిర్గతం చేయవద్దని స్పష్టం చేసింది. పోలీసు సిబ్బందిపై జరిగిన దాడులపైనా సమగ్ర దర్యాప్తు అవసరమని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా పేర్కొన్నారు. సుమారు 250 మంది పోలీసులకు కూడా గాయాలయ్యాయని తెలిపారు. నిరసనల్లో సంఘవిద్రోహ శక్తులు చొరబడి ఉండే అవకాశం ఉందని, నిజానిజాలు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కేసు విచారణను సుప్రీంకోర్టు వచ్చే వారానికి వాయిదా వేసింది.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సమిష్టిగా కృషి చేద్దాం

### -బ్లాక్ స్పాట్లలో తక్షణ చర్యలు చేపట్టాలి

### -అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

### -రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

అక్షర కలం, అందోలు



సంగారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రమాదాలకు కారణమయ్యే అంశాలను శాస్త్రీయంగా విశ్లేషించి, బ్లాక్ స్పాట్లలో తక్షణ నివారణ చర్యలు చేపట్టడం ద్వారా జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు తీరును కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలు, వాటికి దారితీస్తున్న కారణాలపై అధికారులతో వివరంగా చర్చించారు. ప్రమాదాల నివారణకు ప్రతి శాఖ చేపట్టాల్సిన చర్యలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్ స్పాట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో వెంటనే భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ఎక్కడ ప్రమాదం జరిగినా దాని వెనుక ఉన్న కారణాలను పూర్తిస్థాయిలో విశ్లేషించి, భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించడం, గుంతలు, ఎత్తుపల్లాలను వెంటనే మరమ్మతు చేయడం, అవసరమైన చోట బారికేడ్లు ఏర్పాటు చేయడం, ప్రధాన కూడళ్లలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేసి రాత్రి వేళల్లో తగిన వెలుతురు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే హాట్ స్పాట్లు, రోడ్డు క్రాసింగ్‌ల వద్ద రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టివ్ సైనేజీలు ఏర్పాటు చేసి వాహనాల వేగాన్ని నియంత్రించే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు సకాలంలో వైద్యసేవలు అందించేందుకు జిల్లాలోని ట్రామా కేర్ సెంటర్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉన్న వైద్యులు, అత్యవసర పరికరాలు, అంబులెన్స్ సేవల వివరాలను సమీక్షిస్తూ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది కేవలం ఒక శాఖ బాధ్యత కాదని, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి అమూల్యమైన మానవ ప్రాణాలను కాపాడే దిశగా అంకితభావంతో కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, ఆర్ అండ్ బి అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, డీఎస్పీలు, రవాణా శాఖ అధికారులు, ఆర్టీసీ ప్రతినిధులు, నేషనల్ హైవే అథారిటీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లాక్‌మెయిల్ కోసమే హైడ్రా: రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

-మొదటి పేజీ తరువాయి

స్పందించారు. హైడ్రాను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బ్లాక్‌మెయిల్ సాధనంగా వాడుకుంటోందని, హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టు వంటిదని ఆయన విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, బిల్డర్లను, సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకుని డబ్బులు వసూలు చేయడానికే హైడ్రాను ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. అధికార పక్షానికి చెందిన వారి ఆస్తుల జోలికి వెళ్లడం లేదని, ఇదే నిజమైతే ముఖ్యమంత్రి సోదరుడి అక్రమ కట్టడాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను రద్దు చేస్తామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. దేశంలో ఏ అధికారి అయినా 63 సార్లు కోర్టు ధిక్కరణకు పాల్పడిన దాఖలాలు ఉన్నాయా అని కేటీఆర్ ప్రశ్నించారు. హైడ్రా రేవంత్ రెడ్డికి వేటకుక్కలా మారిందని, దీనిని అడ్డుపెట్టుకుని బిల్డర్ల వద్ద 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సోదరుడి నివాసంతో పాటు కాంగ్రెస్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్, మహేందర్ రెడ్డి, కేవీపీల అక్రమ కట్టడాలను ఎందుకు కూల్చివేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో కలిపేస్తామని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కూడా కేటీఆర్ స్పందించారు. ఈ ఉదంతంతో దేశ యువత మొదటిసారిగా మోదీ ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన అసమర్థతతో సరైన మద్దతు ఇవ్వలేకపోవడంతో, విద్యార్థులే నేరుగా పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. అవసరం వచ్చినప్పుడు యువత తప్పకుండా స్పందిస్తుందని కేసీఆర్ గతంలోనే చెప్పారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ హయాంలో నీట్ పేపర్ మూడుసార్లు లీక్ అయిందంటూ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## తెలంగాణ టీవీ అవార్డులకు పీవీ పేరు?.. మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రకటన

-మొదటి పేజీ తరువాయి



తెలంగాణలో టెలివిజన్ రంగానికి ప్రత్యేక గుర్తింపు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బుల్లితెర కళాకారులు, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించేలా టెలివిజన్ అవార్డులను ప్రవేశపెట్టే ప్రక్రియ వేగవంతమైంది. ఈ అవార్డులకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. టెలివిజన్ అవార్డు కమిటీ ప్రతినిధులతో మంత్రి సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అవార్డుల లోగో, కేటగిరీలు, పేరుపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ సంస్కృతి, ఆత్మను ప్రతిబింబించేలా లోగో, పేరు ఉండాలని మంత్రి సూచించారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరును అవార్డులకు పెట్టే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన సమగ్ర మార్గదర్శకాలను త్వరగా సిద్ధం చేయాలని టెలివిజన్ అవార్డు కమిటీ సభ్యులకు ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయంపై బుల్లితెర రంగానికి చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## హైడ్రా కమిషనర్‌ను తప్పించాలన్న హైకోర్టు.. ఘాటుగా స్పందించిన రేవంత్ రెడ్డి

-మొదటి పేజీ తరువాయి

ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా అనేది తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ అని అభివర్ణించారు. ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియా వేదికగా ఏజెన్సీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "బతుకమ్మ కుంటను ఆక్రమించింది పేదలా లేక పెద్దలా? ఒక బీఆర్ఎస్ నేత అక్కడ 10 ఎకరాలు కబ్జా చేశారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? గండిపేట చెరువు వద్ద కూల్చివేసినవి సామాన్యుల నిర్మాణాలా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కబ్జాదారులను రక్షించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైడ్రా విషయంలో ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, ఒక అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వ విచక్షణాధికారమని ఆయన పేర్కొన్నారు. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

## పీఓకే ఎన్నికలు... పాకిస్థాన్‌పై భారత్ ఘాటు విమర్శ

-మొదటి పేజీ తరువాయి

**అక్షరకలం న్యూఢిల్లీ :**

పాక్ ఆక్రమిత జమ్ముకశ్మీర్ (పీఓకే)లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు కేవలం కంటితుడుపు చర్యేనని భారత్ మంగళవారం తీవ్రంగా స్పందించింది. తన ఆక్రమణను, ఆ ప్రాంతంలో జరుగుతున్న తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలను కప్పిపుచ్చుకునేందుకే పాకిస్థాన్ ఈ ఎన్నికల ప్రహసనాన్ని కొనసాగిస్తోందని విమర్శించింది.దన్యూఢిల్లీలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఆక్రమించుకున్న ప్రాంతాలతో సహా మొత్తం జమ్ముకశ్మీర్, లఢఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలు భారత్‌లో అభేద్యమైన అంతర్భాగమని ఆయన పునరుద్ఘాటించారు. ప్రస్తుతం జరుగుతున్న ఈ ఎన్నికల ప్రక్రియ, పాకిస్థాన్ తన అక్రమాలను దాచిపెట్టడానికి చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదని ఆయన స్పష్టం చేశారు. పీఓకేలో మొత్తం 53 అసెంబ్లీ స్థానాలకు గాను, 45 స్థానాలకు మూడు దశల్లో ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మిగతా 8 స్థానాలకు నేరుగా మహిళలు, వివిధ రంగాల నిపుణులు, మతగురువులను నామినేట్ చేస్తారు. కాగా, పీఓకేలో జూలై 27 నుంచి ఆగస్టు 10 మధ్య పోలింగ్ జరగనుంది. సోమవారం ముగిసిన తొలి దశ ఎన్నికల్లో పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్) 9, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ) 4 స్థానాల్లో విజయం సాధించాయి. కాగా, ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని పీటీఐ ఈ ఎన్నికలను బహిష్కరించింది. తొలి దశ పోలింగ్ అనంతరం పెద్ద ఎత్తున రిగ్గింగ్ ఆరోపణలు వెల్లువెత్తాయి. తాము విజయం సాధించాల్సిన కొన్ని సీట్లను పీఎంఎల్-ఎన్‌కు 'బహుమతిగా' కట్టబెట్టారని పీపీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

## తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే: రాంచందర్ రావు

-మొదటి పేజీ తరువాయి



తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ నేతృత్వంలో 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దక్షిణ తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం కావడం శుభపరిణామమని, చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో పార్టీలోకి చేరుతుండటం మార్పుకు సంకేతమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న ఆయన... అనేక దేశాలు క్రిస్టియన్, ముస్లిం దేశాలుగా మారినా సనాతన ధర్మాన్ని ఏ శక్తీ నిర్మూలించలేకపోయిందని అన్నారు. ప్రస్తుతం యువజన ఉద్యమాల ముసుగులో విదేశీ నిధులు సేకరిస్తూ దేశాన్ని విభజించేందుకు కొన్ని కుట్రలు సాగుతున్నాయని, దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ా×=) ప్రక్రియపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది ప్రతి పదేళ్లకు ఒకసారి సాధారణంగా జరిగే ప్రక్రియ మాత్రమేనని, దీనిని అడ్డుపెట్టుకుని అనవసర భయాందోళనలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి ఒడిదుడుకులను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

### -లెక్చరర్ కించపరిచారని సూసైడ్ నోట్

అక్షరకలం గద్వాల టౌన్



ఇంటర్ విద్యార్థి తరుణ్ (17) సూసైడ్ చేసుకున్న ఘటన గద్వాల జిల్లా గద్వాల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం చోటు చేసుకున్నది. కొత్తపల్లి గ్రామానికి చెందిన రేణుక బుచ్చన్న మారుడు గద్వాల ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరి వేసుకొని సూసైడ్ చేసుకున్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న ఒక విద్యార్థిని, తన కంటే కేవలం 1 మార్కు తక్కువ వచ్చినందుకు ఒక లెక్చరర్ అవమానపరిచారని సూసైడ్ నోట్ లో ఆరోపించారు. ఇటీవల విడుదలైన ఫలితాల్లో జోగులాంబ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని 440కి 434 మార్కులు అంటే 98.63% సాధించి జిల్లాలో 2వ ర్యాంక్ పొందారు. మరో విద్యార్థి 440కి 435 మార్కులతో 98.86% సాధించాడు.అయితే, కొంచెం ఎక్కువ మార్కులు వచ్చిన విద్యార్థిని మాత్రమే పొగుడుతూ, తనను అందరి ముందు చిన్నచూపు చూశారని విద్యార్థిని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ విషయమై తాను ప్రశ్నించినప్పుడు "నువ్వేమీ మంత్రి కొడుకువి కాదు" అంటూ వ్యాఖ్యలు చేసి, అంతేకాకుండా చెంపదెబ్బ కూడా కొట్టారని సూసైడ్ నోట్ లో పేర్కొన్నారు. పరీక్షల్లో అక్రమాలు జరిగిన విషయాన్ని నిజాయితీగా చెప్పినందుకే నాపై అందరూ వ్యతిరేకంగా మారారు. ప్రయత్నానికి విలువ లేకుండా, ఫలితాలను మాత్రమే చూస్తున్నారని వాపోయారు.

# సూపర్ ఎల్‌నినో పరిస్థితుల్లో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలి

## -జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**కోరుట్ల జూలై – 28 (అక్షర కలం)**

సూపర్ ఎల్‌నినో పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రతి వర్షపు నీటి బొట్టును సద్వినియోగం చేసుకొని భూగర్భ జలాలను పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తెలంగాణ జలసిరి కార్యక్రమాన్నిలిఅమలు చేస్తోందని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్‌లి తెలిపారు. మంగళవారం కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో తెలంగాణ జలసిరి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయనున్న ఫార్మ్ పాండ్‌కు భూమిపూజ నిర్వహించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ , అనంతరం రీచార్జ్ బోర్‌వెల్, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. గ్రామంలో చేపడుతున్న కమ్యూనిటీ సోక్‌పిట్ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా ప్రతి వర్షపు నీటి బొట్టును భూగర్భంలోకి ఇంకించి నీటి నిల్వలను పెంచడం అత్యంత అవసరమన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం వీ.బీ.జీ.ఆర్.ఏ.ఎం. నిధులతో గ్రామాల్లో లిఫార్మ్‌పాండ్లు, సోక్‌పిట్లు, ఉట్టకుంటలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని తమ పొలాల్లో ఫార్మ్‌పాండ్లు నిర్మించుకోవడానికి ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఫార్మ్‌పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం వల్ల పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందుబాటులో ఉండటంతో పాటు భూగర్భ జలాల మట్టం పెరిగి కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. అనంతరం కోరుట్ల మండలం జోగిన్‌పెల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న వీవో భవనం



మరియు అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వీవో భవనం, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ ఉండరాదని, నిర్మాణాలన్నీ నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణ చైతన్య, ఎంపిడివో రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు, సర్పంచ్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్థులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఓటరు సర్వే పైన సమీక్ష....



**కొల్చారం, జూలై 28(అక్షర కలం):**

కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో వంద శాతం ఓటర్ సమగ్ర సర్వే పూర్తయిన సందర్భంగా మంగళవారం బిఎల్వోలు, వివిధ రాజకీయ పార్టీల బూత్ అధ్యక్షులు వివిధ రాజకీయ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని పోతంశెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కొల్చారం మండలం డిప్యూటీ తాసిల్దార్ నాగ వర్ధన్, ఆర్ఐ మేడం , జిపిఓ రవీందర్ రావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, నంగునూరు గౌరీ శంకర్, గడ్డమీది నరసింహులు, కొమ్ముల రాజా గౌడ్, గొల్ల ఎగొండ, సాయిని నర్సింలు, బిఎల్వోలు అనిత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం

## -సిఐ విద్యాసాగర్



**అక్షర కలం సిద్దిపేట జూలై 28:**

చౌడారం గ్రామంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ విద్యాసాగర్, ఎస్ఐ బి. చంద్రమోహన్,చిన్నకొడూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది. గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడం మరియు భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో గ్రామ పరిసరాల్లో మొత్తం 120 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆయిల్ ఫామ్ సాగు తో ఆదర్శంగా నిలవాలి

## -జిల్లా కలెక్టర్ కె.హైమావతి

**అక్షర కలం సిద్దిపేట జూలై 28:**

ఎల్ నీనో ప్రభావం వలన ఆగస్టు చివరి వారం నుండి సెప్టెంబర్ అక్టోబర్ మాసాల్లో వర్షాలు కురవవని, భూగర్భ జలాలు అడుగంటిపోతాయని, వరి సాగు చేయకుండా ఆరుతడి పంటల సాగు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు.మంగళవారం హైదరాబాద్ నుండి రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వీడియో కాన్ఫరెన్స్ లో పంట మార్పిడి,ఎల్ నీ నో ప్రభావం, వాతావరణ పరిస్థితులు, వర్షాపాతం, భూగర్భ జలాల స్థితి మరియు ఆయిల్ ఫామ్ సాగు గూర్చి రాష్ట్రంలోని అన్ని రైతువేదిలలోని రైతులు మరియు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ రైతు నేస్తం 100 ఎపిసోడ్ కార్యక్రమంలో జిల్లాలోని నంగునూరు మండలం నర్మేట రైతువేదిక నుండి జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ రైతు నేస్తం కార్యక్రమం అనంతరం రైతులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నీ నో ప్రభావం తో వర్షాకాలంలో జూన్, జూలై లో అనుకున్నంత వర్షాలు పడలేదు. ఇప్పుడు చిన్న చితక వర్షాలు పడుతున్నాయి కానీ ఆగస్టు ఆఖరు వారం నుండి సెప్టెంబర్ లో లోటు వర్షపాతం ఉంటుందని వాతావరణ శాస్త్రవేత్తలు సూచించారు.జిల్లాలో రైతులు సంప్రదాయంగా వరి ఒక్కటే పండిస్తున్నారని తగ్గించి నీరు తక్కువ తీసుకోవే పంటలు వేసుకోవాలి. ఒక ఎకరం వరి పండించే నీటితో 5 ఎకరాల ఆరుతడి పంటలు పండించవచ్చు. మాకు నీరు లభ్యత ఉందని వరి పండించే రైతులు ఈ నెలలోనే రోజురోజుకి భూగర్భ జలాలు పడిపోతున్నాయని, వరి ఏపుగా పెరిగే ఆగస్టు చివర, సెప్టెంబర్ మాసాలలో ఎక్కువ మొత్తంలో భూ గర్భ జలాలు తగ్గుతాయని, వరి ఎండిపోయే ప్రమాదం ఉందని దయచేసి వరి జోలికి పోకుండా ఆరుతడి పంటల సాగు చేయాలని తెలిపారు.రైతులు ఆదాయం తగ్గకుండా, దానికి అనుగుణయన పంట పండించాలి, కందులు, పప్పు దినుసులు, రాగులు, సజ్జలు, కొర్రల, మిల్లెట్ వైపు ఎక్కువ దృష్టి సారించాలని, భూమిని కాలిగా ఉంచకుండా ఆముదం సైతం పండించుకోవచ్చని సూచించారు.నర్మేట గ్రామంలోనే ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఉంది కాబట్టి పెద్ద ఎత్తున ఆయిల్ ఫామ్ సాగు చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని, ఇందులో అంతర పంటలు వేసుకోవచ్చునీ సూచించారు. ఈ క్లిష్టమైన సమయంలో అడపా దడపా కురిసిన వర్షాలకు నీటిని ఒడిసిపట్టడం కోసం వీబీ- జీరామ్



పథకంలో ఫామ్ ఫౌండ్, ఇంకుడుగుంతలు, సామూహిక ఇంకుడుగుంతలు, రూఫ్ వాటర్ రీఛార్జ్ స్టాక్చర్, బోర్ వెల్ రీచార్జ్ స్టక్చర్ లు గ్రామాల్లో ప్రతి రైతు వేసుకుని నీటిని ఇంకే విధంగా చర్యలు తీసుకోవాలని, రైతులు అందరూ ఈ విపత్తును ఎదుర్కోవడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రతి గ్రామాల్లో సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంను పెద్ద ఎత్తున చేపట్టి ప్రతి ఒక్క నీటి చుక్కను ఒడిసి పట్టడానికి మీ వంతు సహాయ, సహకారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఏఓ మల్లయ్య, నంగునూరు ఏఎంసి ఛైర్మన్ యాదగిరి, స్థానిక సర్పంచ్ స్వాతి, పిఏసిఎస్ ఛైర్మన్ కోలా రమేష్, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ లు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దాబాలలో అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు:

## - మరికల్ ఎస్ఐ విక్రమ్‌లి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై,28) అక్షర కలం:**



మరికల్: మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దాబాలు, హోటళ్లలో అక్రమంగా మద్యం విక్రయించడం, మద్యం సేవించేందుకు అనుమతించడం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మరికల్ ఎస్ఐ విక్రమ్ హెచ్చరించారు. మంగళవారం మరికల్ మండలంలోని పలు దాబాలు, హోటళ్లలో ఎస్ఐ విక్రమ్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాబాల యజమానులు, నిర్వాహకులతో మాట్లాడి చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎస్ఐ విక్రమ్ మాట్లాడుతూ... లైసెన్స్ లేకుండా మద్యం నిల్వ చేయడం, విక్రయించడం, దాబాలలో మద్యం సేవించేందుకు అనుమతించడం పూర్తిగా చట్టవిరుద్ధమని తెలిపారు. అలాంటి కార్యకలాపాలు గుర్తించిన వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ాబాలకు వచ్చే వినియోగదారులకు పరిశుభ్రమైన ఆహారం అందించడంతో పాటు శాంతిభద్రతలకు భంగం కలగకుండా యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. దాబాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, గొడవలు, జూదం, మాదకద్రవ్యాల వినియోగం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే దాబాల పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని నిరంతరం పనిచేసేలా నిర్వహించాలని, పోలీసుల తనిఖీలకు పూర్తి సహకారం అందించాలని యజమానులకు సూచించారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ప్రజలు కూడా ఇలాంటి ఘటనలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఎస్ఐ విక్రమ్ విజ్ఞప్తి చేశారు.

# వంట సిబ్బందిపై ఆగ్రహం

## -కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలి

## -జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**అక్షర కలం సిద్దిపేట జూలై 28:**

ప్రాథమిక పాఠశాలలో 1వ, 2వ తరగతి విద్యార్థులపై ఎక్కువ శ్రద్ధ పెట్టి రాయడం, చదవడం తప్పనిసరిగా నేర్పించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి ఎస్జిటి ఉపాధ్యాయులను ఆదేశించారు.నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలోఅన్నం, వంకాయ ఆలుగడ్డ టమాట, సాంబార్లను గమనించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ108 మంది విద్యార్థుల హాజరుకుగాను వండిన కూర సరిపోతుందా, సాంబార్ లో



సొరకాయ, ములక్కాడ ముక్కలు మొక్కుబడిగా వేశారు.కానీ సాంబార్ కు సరిపడేంత వెయ్యలేదని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజు కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని చేసిన ప్రతి వంటకం విద్యార్థులందరికీ సరిపోయే విధంగా రుచికరంగా విద్యార్థులందరికీ పెట్టాలని, ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని ప్రిన్సిపల్ హెచ్చరించారు.అనంతరం పాఠశాలలో ఎస్జిటి ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ తరగతులలో పాల్గొని వారితో మాట్లాడారు. ప్రాథమిక




విద్యార్థులకు మొదటి, 2వ తరగతుల స్థాయిలోనే చదవడం, రాయడం ఎట్టి పరిస్థితుల్లో రావాలని, వారిపై ఎక్కువ శ్రద్ధ పెట్టి నేర్పించాలని ఆదేశించారు. 3, 4 వ తరగతి విద్యార్థులకు నేర్పించే ఏ సబ్జెక్ట్ అయినను ఒక యాక్టివిటీస్ బేసిడ్ ద్వారా పిల్లలు ఇష్టంగా నేర్చుకునేలా చెప్పాలని ఆదేశించారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తే ప్రభుత్వ విద్యపై నమ్మకం కలిగి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు మక్కువ చూపుతారని తెలిపారు.

# లోకసభ, రాజ్యసభలో ప్రజా సమస్యల పరిష్కారంలో పదునైన ప్రసంగాలతో గలమెత్తిన మేధావి జైపాల్ రెడ్డి :

## -మాజీ కేంద్రమంత్రి జైపాల్ రెడ్డి

### -7వ వర్ధంతి లో పాల్గొని నివాళులర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్:

**హైదరాబాద్: జూలై 28,( అక్షర కలం న్యూస్):**



లోక్ సభ, రాజ్యసభలో ప్రజా సమస్యల పరిష్కారంలో పదునైన ప్రసంగాలతో గలమెత్తిన మేధావి, అత్యుత్తమ పార్లమెంటేరియన్ జైపాల్ రెడ్డి గారు అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు జైపాల్ రెడ్డి ఏడవ వర్ధంతి సందర్భంగా స్ఫూర్తి స్థల్ లో ఆయన స్మారకానికి మంత్రి పొన్నం పరబాకర్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి తమ సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎల్లప్పుడూ సిద్ధాంతాలు, మచ్చలేని నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ప్రక్రియలో మరియు పార్లమెంటులో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో జైపాల్ రెడ్డి గారు ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు. ఆయన రాజకీయ ప్రస్థానం నేటి తరానికి స్ఫూర్తిదా యకమన్నారు. 15వ లోక్సభలో పార్లమెంటు సభ్యుడిగా మేము కొత్తగా అడుగు పెట్టినప్పుడు ఆయన మాకు ఎంతో స్ఫూర్తిని కలిగించారన్నారు.

# ఓటే వజ్రాయుధం...కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉంది.

## -కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్

**గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

గద్వాల మండలం లోని ఆత్మకూరు గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై వివరాలను డిసిసి ప్రధాన కార్యదర్శి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ గ్రామంలో పర్యటించి అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమీటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మరియు,డిసిసి రాజీవ్ రెడ్డి ల సూచన మేరకు మంగళవారం గ్రామంలోని ప్రతి ఓటు కీలకమని అదేవిధంగా అర్హులైన ప్రతి ఓటును కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని,వ్యాఖ్యానించారు. గ్రామంలో డబల్ ఓట్లు ఉంటే తొలగించి అర్హులు అయిన వారి ఓటు చేర్చే విధంగా కృషి చేయాలని తెలియజేశారు.గ్రామంలో ఈ ప్రక్రియ దాదాపు పూర్తి కావచ్చిందని బిఎల్ఓ ల కృషి పట్ల సంతోషం వ్యక్తం చేశారు...ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి గీతా మాధురి,అంగన్వాడి టీచర్



దేవమ్మ,కాంగ్రెస్ నాయకులు పేతురు రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# మహిళా రైతుకు 'మహా'పథం



రైతు అన్నప్పుడు మనకు సహజంగా పొలంలో హలంతో దున్నుతున్న, కొడవలితో పంట కోస్తున్న పురుషుడే స్ఫురిస్తాడు. ఈ పురుష పక్షపాత మనోవైఖరి మనకు ఆనువంశికంగా సంక్రమిస్తూ వస్తోంది. రైతును గురించి 'సైరికా! భారతక్ష్మాతలాత్మ/ గౌరవ పవిత్రమూర్తివి, శూరమణివి', అన్న మహాకవుల కీర్తిగానం విన్నప్పుడు కూడా నాట్లు, కోతలు, నూర్పిళ్ల శ్రమ చేసే మహిళ మన మనోదర్పణంలో కనిపించనే కనిపించదు. నిజానికి వ్యవసాయ పనులలో చాలా వాటిని నిర్వర్తిస్తున్నది మహిళలే అన్నది మనం ఇంకా గుర్తించని ఒక వాస్తవం. ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొంటున్న మహిళల్లో 80శాతం మంది సేద్య రంగంలోనే క్రియాశీలంగా ఉంటున్నారు. ఆహారోత్పత్తిలోను, గ్రామీణ సంపద సృష్టిలోను కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు భూ యాజమాన్య హక్కులు లేని కారణంగా తీవ్ర వివక్షకు గురవుతున్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమాన్ని అందుకోలేకపోతున్నారు. ఈ అన్యాయాలను సరిచేసేందుకే మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 'మహారాష్ట్ర మహిళా రైతు సాధికారత చట్టం--2026'ను ఆమోదించింది. కుటుంబ కమతాలలో సాగుదారులుగా, జీవనోపాధికి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న లక్షలాది మహిళలకు ఇది సాధికారత కల్పించింది. ఇదొక చరిత్రాత్మక పథ నిర్దేశక చట్టం. వ్యవసాయ విధానాల విషయంలో ప్రభుత్వ వైఖరి వ్యవసాయదారుల శ్రేయస్సుకు దోహదం చేయడం లేదు. వ్యవసాయ ఉత్పత్తులకు ధరలు నిర్ణయించడంలో ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకే ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. ఫలితంగా రైతులు తమ పంట దిగుబడులకు సరైన ధర పొందలేకపోతున్నారు. దీనివల్ల వ్యవసాయరంగంలోని మహిళలు అమితంగా నష్టపోతున్నారు. మన దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఆహార భద్రతను సమకూర్చడంలో మహిళల మౌలిక పాత్రకు సరైన గుర్తింపు లేదు. అందుకే, వ్యవసాయ ఆహార వ్యవస్థలలో మహిళలకు సాధికారత కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి 2026 సంవత్సరాన్ని అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరంగా పాటిస్తోంది. ఐరాస లక్ష్యసాధనకు దోహదం చేసే కృషిలో భాగంగానే మహారాష్ట్ర ప్రభుత్వం మహిళా రైతుల సాధికార చట్టాన్ని తీసుకువచ్చింది. ఎమ్ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ సహకారంతో మహారాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టానికి రూపకల్పన చేసింది. జాతీయ రైతు విధానం (2007)కు అనుగుణంగా మహారాష్ట్ర చట్టం 'వ్యవసాయం', రైతు'కు విశాల నిర్వచనం ఇచ్చింది. పంటలసాగు, పాడి, మత్స్య, కోళ్ల పెంపకం పశు పోషణ, పట్టు పరిశ్రమ, తేనెటీగలు, పుట్టగొడుగుల పెంపకం, వ్యవసాయ--అడవులు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రాథమిక ప్రాసెసింగ్‌లో యజమానిగానో లేదా పనివాళ్లుగానో పాల్గొనే వారందరూ రైతు కిందకే వస్తారు. ఈ ప్రస్తావిత కార్యకలాపాలు దేనిలోనైనా పాల్గొనే మహిళలు అందరూ రైతులేనని ఆ చట్టం పేర్కొంది. ఈ మహిళలకు మహిళా రైతు ధ్రువీకరణ పత్రం (ఉమన్ ఫార్మర్ సర్టిఫికెట్) జారీ చేయడం తప్పనిసరి. భూయాజమాన్య హక్కులతో నిమిత్తం లేకుండా ప్రతి మహిళా రైతుకు గ్రామ సభ వారికి ఈ సర్టిఫికెట్‌ను జారీ చేస్తుంది. ఈ సర్టిఫికెట్ ఉన్న మహిళలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందుకోవడానికి జిల్లా, తాలూకా స్థాయిలో మహిళా రైతు సహాయక అధికారులను నియమించాలని ఆ చట్టం నిర్దేశించింది. మహిళా రైతుల ప్రయోజనార్థం ఒక కేంద్రీకృత డేటాబేస్‌తో పాటు ప్రత్యేక మహారాష్ట్ర మహిళా రైతు నిధినేర్పాటు చేయాలని కూడా ఈ విశిష్ట చట్టం నిర్దేశించింది. ఈ చట్టం అమలును ఉన్నతస్థాయిలో పర్యవేక్షించే మహిళా రైతుల సాధికారత మండలికి ముఖ్యమంత్రి అధ్యక్షుడుగా ఉంటారు. గ్రామీణ ప్రాంతాలలో భూములు, నీటి వనరులు, ఇతర సహజ సంపదల లభ్యత విషయంలో తీవ్రంగా ఉన్న అసమానతలను తొలగించేందుకు ఈ చట్టం దోహదం చేస్తుందనడంలో సందేహం లేదు. భర్తలు జీవనోపాధికై పట్టణాలకు వలస వెళ్లడం అనివార్యమైన పరిస్థితుల్లో కుటుంబ ఆహార భద్రతకు మరింతగా శ్రమించవలసివస్తున్న మహిళలకు ఈ సాధికారత చట్టం సహాయకారి కాగలదు. ఈ ప్రశస్త చట్టాన్ని అన్ని రాష్ట్రాలు సమగ్రంగా అధ్యయనం చేసి దాని స్ఫూర్తితో తదనుగుణమైన చట్టాలు తీసుకురావల్సిన అవసరమున్నది. రైతుకు విశాల నిర్వచనమిచ్చిన నేపథ్యంలో సంబంధిత కార్యకలాపాలలో పాల్గొంటున్న విభిన్న సంప్రదాయ సామాజిక శ్రేణులకు చెందిన మహిళలందరికీ గౌరవపూర్వకంగా రైతమ్మ అనే ఉమ్మడి గౌరవ నామవాచకాన్ని ప్రాచుర్యంలోకి తీసుకురావాల్సిన అవసరమున్నది. ఇటువంటి ప్రగతిశీల చట్టాలను చర్చించేందుకు, వాటిని ప్రజల దృష్టికి తీసుకువెళ్లేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలలోని రైతు హితులు, పౌరసమాజ సంఘాలు, ప్రస్తుత, పూర్వ ప్రజాప్రతినిధులు శ్రద్ధ చూపాలి.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

-గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



పాఠశాలల్లో 100 శాతం హాజరు సాధించేలా చర్యలు చేపట్టాలి. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేసి 100 శాతం డిజిటైజేషన్ పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు హాజరు శాతంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం గద్వాల మండలంలోని చెనుగొనిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల ఆవరణ, తరగతి గదులు,పారిశుద్ధ్య పనులు, మౌలిక సదుపాయాలను అయన పరిశీలించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో మాట్లాడి విద్యార్థుల హాజరు, విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా నాలుగో తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభ్యాసన సామర్థ్యాన్ని పరీక్షించారు. అలాగే విద్యార్థులతో మధ్యాహ్న భోజనం, యూనిఫాంలు, ఇతర మౌలిక సదుపాయాలు సక్రమంగా అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యాబోధన అందించి అభ్యాసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలన్నారు.ప్రతి విద్యార్థి ప్రతిరోజూ తప్పనిసరిగా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయు ులల హాజరు వంద శాతం ఉండేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. విద్యార్థులకు ప్రతిరోజూ నిర్ణీత సమయానికి నాణ్యమైన, పరిశుభ్రమైన మధ్యాహ్న భోజనం అందించాలని, ప్రతి విద్యార్థికి ప్రభుత్వం అందించే యూనిఫాంలు,ఇతర సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు.వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని సూచించారు. పాఠశాల ఆవరణ, తరగతి గదులు,మరుగుదొడ్లు,తాగు నీటి ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత,చదువుపై ఆసక్తి పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.తల్లిదండ్రులతో నిరంతరం సమన్వయం కొనసాగించి విద్యార్థుల హాజరు,విద్యా ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఓటరు ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణను వేగవంతం చేసి,నిర్ణీత గడువులోగా వంద శాతం డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టిన ఎస్ఐఆర్ పనులను పరిశీలించి, బీఎల్ఓలు, సంబంధిత అధికారులతో మాట్లాడి ఎన్యూమరేషన్ ఫారాల స్వీకరణ, డిజిటైజేషన్, ఇంటింటి సర్వే పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా ప్రతి అర్హుడి వివరాలను నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి ఎలాంటి లోపాలు, నిర్లక్ష్యానికి తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బీఎల్ఓలు పూర్తి బాధ్యతతో వారి నుంచి సరైన సమాచారాన్ని సేకరించి ఫారాలను పూర్తిగా నింపి వెంటనే డిజిటైజేషన్ కోసం అప్‌లోడ్ చేయాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు సానుకూల సహకారం అందించాలని, అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకుండా బీఎల్ఓలతో సమన్వయం చేసుకుని పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,బిఎల్ఓలు ప్రజా ప్రతినిధులు మాజీ ఎంపీపీ సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలను సాగు చేపట్టాలి

**-రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం రైతులకు నష్టం జరగకుండా ముందస్తు అవగాహనకార్యక్రమాలు నిర్వహిస్తున్నాం**

**- వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన పంటలనే సాగు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి





వాతావరణ శాఖ అంచనాలు,నీటి లభ్యత,వ్యవసాయ శాఖ సూచనలను అనుసరించి పంటల సాగు చేపడితే రైతులు తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గద్వాల మండలంలోని చెనుగొనిపల్లి రైతు వేదికలో పాల్గొని,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అందించిన శాస్త్రీయ వ్యవసాయ సూచనలను వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పద్ధతులకు మాత్రమే పరిమితం కాకుండా శాస్త్రీయ విధానాలను అనుసరించాలని సూచించారు.రైతులకు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే జిల్లాలో అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్య కమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారులు,శాస్త్రవేత్తల సూచనల మేరకు స్వల్ప కాలిక, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.ఆరుతడి పంటలతో పాటు ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ మొత్తం వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు.వర్షాలు కురుస్తున్నాయని భావించి నీటిని పూర్తిగా సాగుకు విడుదల చేస్తే, తరువాతి దశలో వర్షాలు తగ్గిన పరిస్థితిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని,ఇప్పటికే జిల్లాలో వర్షపాతం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.గత అనుభవాల కంటే భిన్నమైన పరిస్థితులు నెలకొన్నందున రైతులు ఆలోచించి పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దశల వారీగా వినియోగిస్తున్నామని,సాగునీటి విడుదలపై కూడా పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు.ఇరిగేషన్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ రైతులకు సాధ్యమైనంత మేర సహకారం అందిస్తామని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాలు, నీటి లభ్యత,వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను అనుసరించి పంటల సాగు చేపడితే రైతులు తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు. నంతరం ఆయిల్ పామ్‌తో పాటు పంటల వైవిధ్యీకరణ ద్వారా ఆదర్శంగా నిలిచి ఇతర రైతులకు స్ఫూర్తిగా నిలుస్తున్న ప్రగతిశీల రైతులను,రైతులకు నాణ్యమైన సేవలు అందిస్తూ వ్యవసాయాభివృద్ధికి విశేష కృషి చేసిన వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ తహసీల్దార్ హరికృష్ణ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రాజ్ కుమార్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీరణ అధికారులు, చెనుగొనిపల్లి సర్పంచ్ పద్మ, ప్రజా ప్రతినిధులు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

# 40 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతోంది.

**-రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి.**

గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం రాష్ట్ర పిలుపు మేరకు గద్వాల పట్టణంలోని ాఎవీ డిగ్రీ కళశాల లో 'ఫీజుల బకాయి– బీజేపీ లడాయి' కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ాఎవీ డిగ్రీ కళాశాల లో సుమారు 300 మంది విద్యార్థులతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు, ఏడు సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉండటంతో వేలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

**-పేద విద్యార్థుల చదువులకు ఆటంకాలు**

ఫీజులు, స్కాలర్‌షిప్‌లు సకాలంలో విడుదల కాకపోవడంతో పేద,మధ్య తరగతి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కొన్ని కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేయడం, పరీక్షలు రాయడంలో, తదుపరి విద్యా సంవత్సరంలో ప్రవేశాలు పొందడంలో విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటు న్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను సకాలంలో విడుదల చేస్తామని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పెండింగ్ బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేయకుండా పరిమిత మొత్తాన్ని విడుదల చేయడాన్ని బీజేవైఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు.

**-బీజేవైఎం ప్రధాన డిమాండ్లు..**

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే పూర్తిస్థాయిలో విడుదల చేయాలి.ఫీజు బకాయిల కారణంగా కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేయకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం అందించే భిక్ష కాదని, అది విద్యార్థుల హక్కు అని ప్రభుత్వం గుర్తించాలి. పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసు కోవాలి. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ నరసింహులు,కౌన్సిలర్ శాలన్న, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సమత గౌడ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు అనిల్,రిటైర్డ్ ఉపాధ్యాయులు పరమేశ్వర రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు సద్దల క్రిష్ణ, అక్బర్ పాషా,శంకర్, బిజెవైఎం నాయకులు సాయి,పాండు,సతీష్,మోహన్ రెడ్డి, పవన్, శివ,తదితరులు ఉన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# వర్షం వచ్చినా.. వ్యాధులొచ్చిన.. మేం సిద్ధం

**-కలెక్టర్ చంద్రశేఖర్**
**-సిఎస్ టెలికాన్ఫరెన్స్ వేళ కలెక్టర్ కీలక ఆదేశాలు**
**-పిహెచ్సి లలో అందుబాటులో మందులు, చికిత్స**

అక్షరకలం నల్గొండ

సీజనల్ వ్యాధులను ఎదుర్కోవడంలో వైద్య బృందాలు ఎప్పటికప్పుడు చురుకుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రత్యేకించి జ్వరం, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటివి వస్తే తక్షణ చికిత్స అందించేందుకు మలేరియా, ఫీవర్ బృందాలు చురుకుగా పని చేయాలని చెప్పారు. రానున్న 2,3 రోజులు రాష్ట్రంలో అక్కడక్కడ అధిక వర్షపాతం నమోదయ్యే ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు రాష్ట్ర విపత్తు నిర్వహణ సెక్రెటరీ తో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు సంబంధిత శాఖల అధికారులతో వాతావరణ పరిస్థితిలపై టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో వాతావరణ పరిస్థితులను సమీక్షిస్తూ జిల్లాలో ఒకవేళ అధిక వర్షాలు నమోదైనట్లైతే ఎక్కడా రహదారి వ్యవస్థ దెబ్బతినకుండా ఆర్ అండ్ బి పంచాయతీరాజ్ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. జ్వరం, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులకు తక్షణ చికిత్స అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల్లో మందుల అందుబాటు, చికిత్సలకు అవసరమైన ఏర్పాట్లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో సమీక్షించారు. మలేరియా ప్రాజెక్ట్ అధికారులు క్షేత్రస్థాయిలో తిరగాలని, ప్రత్యేకించి మున్సిపాలిటీలపై దృష్టి సారించి ప్రతి మంగళ, బుధ,



గురువారాలు మున్సిపాలిటీలలో పర్యటించాలని, శుక్ర, శనివారాలు గ్రామపంచాయతీలలో పర్యటించాలని ఆదేశించారు. ఎక్కడైనా మలేరియా, టైఫాయిడ్, డెంగీ వంటి వ్యాధులు సోకితే తక్షణమే చికిత్స ప్రారంభించాలని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ కు జిల్లా రెవిన్యూ అధికారి దశరథ్ ,రోడ్లు, భవనాల శాఖ ఎస్ ఈ పున్న మోహన్, ఆర్ అండ్ బి ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ రాహుల్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా మలేరియా అధికారి, తదితరులు హాజరయ్యారు.

# ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి.....

**-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్.....**

మెదక్, జూలై 28(అక్షరకలం):

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సాధించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నిజాంపేట్ మండలం చెల్మెడ గ్రామంలోని ఆయిల్ ఫామ్ నర్సరీని హార్టికల్చర్ అధికారి, అగ్రికల్చర్ అధికారి ఎంపీడీవో తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సంవత్సరం జిల్లా వ్యాప్తంగా 2,500 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం గా పెట్టుకున్నామన్నారు. 2500 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకోసం పకడ్బందీగా ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ ఉన్న ఆయిల్ ఫామ్ నర్సరీ లో మలేషియా, థాయిలాండ్,ఇండోనేషియా దేశాలనుంచి విత్తనాలు తెప్పించి, మొక్కలుగా ఏదిగాక రైతులకు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, రాజిరెడ్డి , వ్యవసాయ,



ఉద్యానవన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డా కార్మికులకు ప్రత్యేక స్థలం, షెడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-హెచ్ఎంఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 28:

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని అడ్డా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ,అడ్డా కార్మికులకు ప్రత్యేక స్థలం, షెడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని హింద్ మజ్దూర్ సభ (హెచ్ఎంఎస్)జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం హెచ్ఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దర్ని మధుకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, మంచిర్యాల పట్టణంలో వందలాది మంది భవన నిర్మాణ కార్మికులు, దినసరి కూలీలు ప్రతిరోజూ ఓవర్ బ్రిడ్జి ప్రాంతం, ముక్రం చౌరస్తా వద్ద రోడ్లపై నిలబడి పనుల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ప్రత్యేక అడ్డా స్థలం లేకపోవడంతో ఎండ, వర్షం, ట్రాఫిక్ రద్దీ మధ్య తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కార్పొరేషన్ నుండి సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అడ్డా కార్మికుల కోసం శాశ్వత ప్రత్యేక స్థలం కేటాయించాలని, ఆ స్థలంలో ఎండ, వర్షం నుండి రక్షణ కల్పించే షెడ్లు నిర్మించాలని కోరారు. అదేవిధంగా స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం, మహిళలు – పురుషుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు, విద్యుత్ దీపాలు, కూర్చునేందుకు బెంచీలు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్మికులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అడ్డా స్థలాన్ని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేసి, కార్మికులు గౌరవప్రదమైన, సురక్షితమైన వాతావరణంలో పనుల కోసం వేచి ఉండేలా చర్యలు



తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తిపాటి సాయి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి షఫీ, నాయకులు ఎండి హుస్సేన్, అగ్గు మహేష్, పల్లపు శ్రీనివాస్, పెద్దపల్లి సూరయ్య, కొండు రాజు, గుండ్ల లక్ష్మణ్, దున్నపోతుల రమేష్, ముడేపల్లి రమేష్ లు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు కార్యశాల ప్రారంభం

హుజూరాబాద్, జూలై 28 ( అక్షర కలం ):

శాతవాహన విశ్వవిద్యాలయం అకాడమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, శాతవాహన విశ్వవిద్యాలయం తెలుగు విభాగం సంయుక్త ఆధ్వర్యంలో "సృజనాత్మక రచన ఉ స్క్రిప్ట్ రచనా నైపుణ్యాలు" అంశంపై రెండు రోజుల తెలుగు కార్యశాల మంగళవారం ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ డా. పి. ఇందిరాదేవి అధ్యక్షత వహించగా, విద్యార్థుల్లో సృజనాత్మకత, ఉపాధి నైపుణ్యాల పెం పునకు ఇటువంటి కార్యశాలలు దోహద పడతాయని తెలిపారు. కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి మాట్లాడుతూ, పద్యం, కవిత, కథ, నవల, నాటకం, సినీ గేయం, షార్ట్‌ఫిల్మ్ స్క్రిప్ట్ రచన, వికీపీడియా రచన, జానపద గేయాల డాక్యుమెంటేషన్, పరిశోధన పద్ధతులపై శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. మొదటి రోజు శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల తెలుగు సహాయ ఆచార్యులు బూర్ల వెంకటేశ్వర్లు "పద్యం--కవిత రచనా నిర్మాణం" అంశంపై ప్రసంగించి, భావసౌందర్యం, శిల్పం, భాషా వైవిధ్యం, ఊహాశక్తి రచనకు ప్రాణమని వివరించారు. విద్యార్థులతో స్వయంగా కవితలు, గేయాలు రచింపజేశారు.గేయ రచయిత, గాయకుడు పెందోట జయసూర్య "సినీ, జానపద, ప్రేరణాత్మక గేయాల రచనా నైపుణ్యాలు" అంశంపై మాట్లాడి, గేయ రచనలో లయ, ఛందస్సు, భావవ్యక్తీకరణ, పదాల ఎంపిక ప్రాముఖ్యతను వివరించారు. శాతవాహన విశ్వవిద్యాలయం తెలుగు విభాగం అధ్యాపకులు డా. కె. లక్ష్మినారాయణ "కథ--నవల శిల్పం మరియు





ప్రాయోగిక రచనా నైపుణ్యాలు" అంశంపై ఉపన్యసిస్తూ, కథా నిర్మాణం, పాత్ర చిత్రణ, సంఘర్షణ, కథన శైలి, సంభాషణల ప్రాధాన్యాన్ని వివరి ంచారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ డా. కె. లింగారెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. బి. రేణుక, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, రచయితలు, సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్ తో భేటీ అయిన మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ

**-సింగరేణి ప్రాజెక్ట్ లకు పర్యావరణ అనుమతులు త్వరితగతిన మంజూరుకు విజ్ఞప్తి**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 28:

కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిసి, పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థకు కేటాయించిన తాడిచర్ల బ్లాక్-2 ప్రాజెక్టుకు అవసరమైన పర్యావరణ అనుమతులను అత్యవసరంగా మంజూరు చేయాలని వారు కేంద్ర మంత్రిని కోరారు. ఈ ప్రాజెక్ట్ ప్రారంభమైతే స్థానిక యువతకు 1,000 మందికి పైగా ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని వివరించారు. అదేవిధంగా ఆర్కేపి గనులకు సైతం పెండింగ్ లో ఉన్న



పర్యావరణ అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలన్నారు. ఈ అంశాలపై కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## సర్' ప్రక్రియ, భూ -సర్వే పనులను వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**



అక్షరకలం నల్గొండ

సర్ ప్రక్రియలో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) చేస్తున్న పనులను తహసీల్దార్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఆర్డీవోలు, తహసీల్దార్లతో "సర్" పై సమీక్షిస్తూ వీఐపీ ఓటర్లను ప్రత్యేకంగా గుర్తించాలని, ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఇతర ప్రాంతాలకు వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని సంబంధిత రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం అనంతరం డ్రాఫ్ట్ లిస్టును నియోజకవర్గాల వారీగా రూపొందిస్తామని తెలిపారు. అనంతరం భూముల రీ-సర్వేపై సమీక్షిస్తూ ప్రభుత్వ భూముల రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. లైసెన్స్ కలిగిన సర్వేయర్లు ఈ నెల 25వ తేదీలోపు రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, డిపిఓ తరుణ్ చక్రవర్తి, సర్వే ల్యాండ్ రికార్డుల ఎడి దేవరాజ్, ఆర్డీవోలు, తహసీల్ధాలు హాజరయ్యారు.

## తండాలపై ఎక్సైజ్ 'ధ్వజమెత్తు'

**-దేవరకొండ పరిధిలో జాయింట్ ఆపరేషన్.. బెల్లం ఊట ధ్వంసం**





అక్షరకలం దేవరకొండ,

అక్రమ మద్యం, గుడుంబా తయారీదారులపై ఎక్సైజ్ శాఖ ఉక్కుపాదం మోపింది. జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి (DPEO) ఆదేశాల మేరకు దేవరకొండ స్టేషన్ పరిధిలోని పలు తండాల్లో ఎక్సైజ్ పోలీసులు మంగళవారం మెరుపు దాడులు నిర్వహించారు. దేవరకొండ, నల్గొండ, నాంపల్లి ఎస్‌హెచ్‌ఓలు (SHO) సంయుక్తంగా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు. దేవరకొండ పోలీసు స్టేషన్ పరిధిలోని మేగ్యా తండా, పన్నీ తండా, ఆమ్‌గోత్ తండా, కేశ్యా తండా మరియు మరిచెట్టు తండాల్లో అధికారులు జల్లెడ పట్టారు. నివాస గృహాలతో పాటు పొలాలు, వాగుల పొంటి దాచి ఉంచిన గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు ఇలా ఉన్నాయి గుడుంబా తయారుచేసేందుకు సిద్ధంగా ఉంచిన 600 లీటర్ల ఫర్మెంటెడ్ బెల్లం ఊటను (ఖీజీ ఝొంప్త్ర) అధికారులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు.గుడుంబా తయారీకి ఉపయోగిస్తున్న 180 కేజీల నల్లబెల్లం, 40 కేజీల పటికతో పాటు 4 లీటర్ల తయారీ గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.దాడుల్లో భాగంగా మొత్తం 4 కేసులు నమోదు చేయగా, ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు. ముందస్తు చర్యగా మరో ముగ్గురిని బైండ్ ఓవర్ చేసినట్లు అధికారులు తెలిపారు. పాంతాల్లో అక్రమంగా గుడుంబా తయారు చేసినా, అమ్మకాలు జరిపినా ఊరుకునేది లేదని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు. గుడుంబా రహిత సమాజం కోసం గ్రామాలు, తండాల్లో ఇటువంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## నేటి నుంచి విత్తన విక్రయాలు....

కొల్చారం , జూలై 28(అక్షరకలం):

ఎల్‌నినో పరిస్థితుల కారణంగా ఏర్పడిన వర్షాభావం వల్ల వరిసాగు తగించి ,ఆ స్థానంలో ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేందుకు వీలుగా నాణ్యమైన విత్తనాలను విక్రయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఈ రోజు మండలంలోని రంగంపేట్



గ్రామంలో విత్తన మేళా నిర్వహించడం జరిగింది. మొక్కజొన్న, కందులు, సజ్జ, కూరగాయలు తదితర విత్తనాలను అందుబాటులో ఉన్నాయి . కావున రైతులు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని అరుతడీ పంటలు వైపు మొగు చూపాలి. ఈ కార్యక్రమంలో ఎం ఏ ఓ , ఏ ఈ ఓ స్రవంతి , ఏఈఓ అమృత వివిధ గ్రామాల సర్పంచులు, రంగంపేట సొసైటీ సీఈఓ నవీన్, సొసైటీ డైరెక్టర్ లు పాల్గొన్నారు.

అక్షరకలం తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

## జీపీ సర్వే నంబర్ల సమస్యను పరిష్కరించండి



అక్షరకలం బిబినగర్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం లక్ష్మీదేవిగూడెం గ్రామపంచాయతీ రెవెన్యూ సర్వే నంబర్ల సమస్యపై నాయకులు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, సర్పంచ్ కొక్కలకొండ భాను, ఉప సర్పంచ్ మైపాల్ రెడ్డి మరియు పాలకవర్గ సభ్యులు ఎమ్మెల్యేకు సమస్యను విన్నవించారు. ప్రస్తుతం సర్వే నంబర్లు రాఘవాపూర్ పరిధిలో ఉండటంతో లక్ష్మీదేవిగూడెం పంచాయతీకి పరిపాలనా, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. 1982-83 జీవో ప్రకారం వీటిని తిరిగి లక్ష్మీదేవిగూడెం పరిధిలోకి తెచ్చేలా చూడాలని కోరారు. దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, తహసీల్దార్ లతో ఫోన్లో మాట్లాడారు. నిబంధనల ప్రకారం పరిశీలించి, సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశిస్తూ హామీ ఇచ్చారు.

## స్కాలర్‌షిప్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి

అక్షరకలం దేవరకొండ



రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 10,500 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ నిధులను వెంటనే విడుదల చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. జీవో నంబరు 9, రెవెన్యూ రికవరీ యాక్ట్‌ను రద్దు చేయాలంటూ మంగళవారం దేవరకొండలో సుమారు 1,000 మంది విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. మీనాక్షి సెంటర్ నుంచి బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడ మానవహారం చేపట్టి రాస్తారోకో చేశారు. బకాయిలు రాక విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక పైచదువులకు దూరమవుతున్నారని, ప్రభుత్వం స్పందించకుంటే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కోటేశ్వరరావు, పున్న వెంకటేష్, భాస్కరాచారి, బిక్షమయ్య, బాలచందర్ తదితరులు పాల్గొన్నారు.

రెయిన్బో స్కూల్లో తీరని శోకం

## పాఠశాల గోడల మధ్యే ప్రాణాలు విడిచిన ప్రిన్సిపల్ ఖాజా.!

అక్షరకలం దేవరకొండ



రోజులాగే ఆ ఉదయం కూడా పాఠశాల గంట మోగాల్సి ఉంది... పిల్లల సందడి, ఉపాధ్యాయుల పలకరింపులతో కళకళలాడాల్సిన ఆ ఆవరణలో ఒక్కసారిగా నీలి నీడలు అలుముకున్నాయి.

ఎంతోమంది విద్యార్థులకు భవిష్యత్తు మార్గం చూపించిన ఆ చేతులే... తన జీవితాన్ని ముగించుకోవడానికి ఉరితాటిని వెతుక్కున్నాయి. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం మాల్ గ్రామంలోని 'రెయిన్బో స్కూల్'లో మంగళవారం చోటుచేసుకున్న ఘోర ఉదంతం స్థానికంగా తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. పాఠశాల ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఖాజా, ఆవరణలోని ఓ గదిలో ఆత్మహత్యకు పాల్పడటం స్థానికులను నిశ్చేష్టులను చేసింది. పాఠశాల గదిలో ప్రిన్సిపల్ ఖాజా అచేతనంగా పడి ఉండటాన్ని గమనించిన సిబ్బంది ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. విషయాన్ని వెంటనే పోలీసులకు చేరవేశారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, ఆవరణను తమ ఆధీనంలోకి తీసుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని, పంచనామా నిర్వహించిన తర్వాత పోస్టుమార్టం నిమిత్తం సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

**-వెలుగులోకి రాని అసలు కారణాలు...**

ఎప్పుడూ నవ్వుతూ, బాధ్యతాయుతంగా ఉండే ప్రిన్సిపల్ ఖాజా ఇంతటి తీవ్ర నిర్ణయం ఎందుకు తీసుకున్నారనేది ఇప్పుడు మిస్టరీగా మారింది. ఆత్మహత్యకు దారితీసిన ఖచ్చితమైన కారణాలు ఇంకా వెల్లడి కాలేదు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. "వ్యక్తిగత ఆర్థిక లేదా కుటుంబ సమస్యలా? లేక వృత్తిపరమైన ఒత్తిళ్లు, మానసిక ఆందోళన కారణమా? అనే కోణాల్లో సమగ్ర విచారణ జరుపుతున్నాం" అని విచారణాధికారులు వెల్లడించారు. విద్యాబుద్ధులు నేర్పించే పాఠశాల ప్రాంగణంలోనే ప్రిన్సిపల్ ప్రాణాలు విడవడం మాల్ గ్రామంలో తీవ్ర సంచలనంగా మారింది. ఆయన కుటుంబసభ్యులు, విద్యార్థులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# జైలు భరో జయప్రదం చేయండి

### -సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య

అక్షరకలం నల్లగొండ

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10న జరుగు జైల్ భరో ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నల్లగొండ పట్టణంలో చర్లపల్లి బొడ్రాయి దగ్గర సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10న జరుగు జైల్ భరో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల, కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుంది అని ఆయన అన్నారు ఎందరో పోరాటాల యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగించిన కిట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్ర వాదులు పోరాటాలకు సిద్ధమవుతా ఉన్నారని ఆయన అన్నారు. కిట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలని అందుకోసం దేశవ్యాప్తంగా ఆగస్టు 10న జైల్ బరో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారెంటీ చట్టం 2005 రూపొందింది దీన్ని ప్రకారం వ్యవసాయ కూలీలకు కనీసం వంద రోజుల్లో పని కల్పించాలని ఈ పథకాన్ని వచ్చిందని అన్నారు. ఈ పథకాన్ని ఏటా 26 లక్షల కోట్ల పెంచాలని ఆందోళన జరుగుతుండగా కేంద్రం బిజెపి ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయాలని మహాత్మా గాంధీ పేరుని తొలగించి విబిజి రాంజీ గా మార్పు చేయడం కాక రాష్ట్ర వాటా పది శాతం నుండి 40 శాతానికి పెంచడం ఘోరమని ఈ సందర్భంగా ఆయన ఆందోళన వ్యక్తం చేశారు పేరు మారిస్తేనో జీవితాలు మారుతాయి కూలీలు పెరుగుతాయి అంటే ఇది పచ్చి అబద్ధమని కేంద్ర ప్రభుత్వం కష్టజీవులని



మోసం చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకి కొట్లాడి సాధించిన 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లు గా మార్చడం, రైతులకి కనీస మద్దతు ధర లేకుండా చేయడం గోరమైన చర్యఅని అన్నారు. ఆగస్టు పదిన జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని కార్మికులు కష్టజీవులు రైతు కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం పట్టణ ఉపాధ్యక్షులు గౌరీదేవి మధుసూదన్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు గంజి రాజేష్, జేరిపోతుల సైదులు, రామలింగం వెంకటయ్య శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తక్కువ నీటి అవసరమున్న పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలి

### -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

అక్షర కలం, చౌటుప్పల్

ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తక్కువ నీటి అవసరమయ్యే ఆరుతడి పంటల సాగుతో పాటు ప్రభుత్వం అధిక ప్రోత్సాహం అందిస్తున్న ఆయిల్ ఫామ్ సాగు వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. రైతు నేస్తం రెండో ఎపిసోడ్ సందర్భంగా కొలనుపాక రైతు వేదికలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు,మారుతున్న వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని కంది,పెసర,మినుములు,అలసందలు వంటి తక్కువ నీటి అవసరమున్న పంటలను సాగు చేయడం ద్వారా రైతులు నష్టాలను తగ్గించుకోవచ్చని సూచించారు. ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు భారీ సబ్సిడీలు,ప్రోత్సాహకాలు అందిస్తున్న నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో



ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త శ్రీలత మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని శాస్త్రీయ పద్ధతుల్లో పంటల సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటరమణారెడ్డి,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి హేమలత, సహాయ వ్యవసాయ సంచాలకురాలు నిర్మల,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్,తహశీల్దార్ ఆంజనేయులు,



పశుసంవర్ధక శాఖ అధికారి చైతన్య,ఏపీఎం సత్యనారాయణ, కొలనుపాక, రాజానగరం సర్పంచులు యాకమ్మ వెంకటేష్, వెంకటేశ్వరరాజు, ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైసయ్య, పీఏసీఎస్ డైరెక్టర్లు రాజు,వీరమల్లయ్య,ఏఈఓలు శివకుమార్, భార్గవి, తిరుమలరావు, పంచాయతీ కార్యదర్శి ఉమేష్,ఆర్ఐ పూర్ణచందర్,జీపీఓ,సీసీ యాదగిరి, సిబ్బంది, పాల్గొన్నారు.

# దేవరకొండలో చివురిస్తున్న 'మెడికల్ మాఫియా' ప్రాణాలతో వ్యాపారం!

అక్షరకలం దేవరకొండ ప్రత్యేక కథనం

గిరిజన, గ్రామీణ ప్రాంతాలు అధికంగా ఉండే నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఒకప్పుడు "ప్రథమ చికిత్స"కే పరిమితమైన వ్యవస్థలు ఇప్పుడు "సమాంతర వైద్య సామ్రాజ్యాలుగా" రూపాంతరం చెందాయి. నిబంధనలకు నీళ్లొదులుతూ, రోగుల ఆందోళననే పెట్టుబడిగా మార్చుకుంటున్న "మెడికల్ మాఫియా" జాలం నియోజకవర్గంలోని ప్రతి మండలానికి విస్తరిస్తోంది. సరైన వైద్య అర్హతలు లేని వ్యక్తులు క్లినిక్‌లు నడపడం నుంచి, కార్పొరేట్ ఆసుపత్రుల కమీషన్ల లీలల వరకు అనేక అంశాలు ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయి.

**-అర్హతల్లేని వైద్యం --- ప్రాణాలతో చెలగాటం**

నియోజకవర్గ పరిధిలోని దేవరకొండ టౌన్ సహా చందంపేట, దిండి, గుర్రంపోడు, నేరడుగొమ్ము, చింతపల్లి వంటి ప్రాంతాల్లో కొన్ని చోట్ల బోర్డులు మార్చి రూపురేఖలు మార్చుకున్న ప్రైవేటు క్లినిక్‌లు వెలిశాయి. కేవలం జ్వరం, ఒళ్లు నొప్పులతో వచ్చే సామాన్య ప్రజలకు తాత్కాలిక ఉపశమనం కోసం విచ్చలవిడిగా నిషేధిత/హై-డోస్ స్టెరాయిడ్లు, యాంటీబయాటిక్స్ ఇంజెక్షన్ల రూపంలో ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**-ల్యాబ్‌లు -- ప్రైవేటు నెట్‌వర్క్:**

స్థానికంగా సరైన గుర్తింపు లేని నిర్ధారణ పరీక్షల (డైగ్నోస్టిక్ ) సెంటర్లతో ఒప్పందాలు కుదుర్చుకుని, అవసరం లేకున్నా వేల రూపాయల విలువైన స్కానింగ్‌లు, రక్తం పరీక్షలు రాయడం ఇక్కడ పరిపాటిగా మారింది.

**-కమీషన్ల దందా: డిశ్చార్జ్ వరకు 'పసందైన' వాటాలు**

పట్టణాల్లోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, కార్పొరేట్ నెట్‌వర్క్‌లతో స్థానిక క్లినిక్ నిర్వాహకులు రహస్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారనే ఆరోపణలు గతంలో సంచలనం సృష్టించాయి. పల్లెల్లో ఎవరికైనా ఆరోగ్యం క్షీణిస్తే, వారిని ప్రభుత్వ ఆసుపత్రులకు కాకుండా తమకు కమీషన్లు ఇచ్చే ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తారు. ఒక్కో కేసు రీఫర్ చేసినందుకు రూ. 5,000 నుంచి రూ. 20,000 వరకు లంచాలు/కమీషన్ల రూపంలో అందుతున్నట్లు సమాచారం. చివరికి రోగి బిల్లు పెంచి ఆ మొత్తాన్ని ప్రజల నుంచే ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మెడికల్ షాపుల అక్రమాలు ఒ డ్రగ్స్ విక్రయాలు ఫార్మసిస్ట్ అర్హత సర్టిఫికెట్లను అద్దెకు తీసుకుని, ఏమాత్రం అవగాహన లేని వ్యక్తులు మెడికల్ షాపులు నిర్వహిస్తున్న ఘటనలు నియోజకవర్గంలో అనేకం ఉన్నాయి. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకపోయినా నిద్రమాత్రలు, పెయిన్ కిల్లర్స్, మత్తు ఇచ్చే సిరప్‌లను అక్రమంగా విక్రయిస్తూ యువత జీవితాలతో చెలగాటమాడుతున్నారు. గడువు తీరిన మందుల విక్రయాలపై డ్రగ్ కంట్రోల్ అధికారులు గతంలో దాడులు చేసి కేసులు నమోదు చేసిన సందర్భాలు




ఉన్నాయి.

**-వైద్య ఆరోగ్య శాఖపై తీవ్ర ఒత్తిడి -- పరిష్కారం ఏమిటి?**

గిరిజన తండాలు, ఏజెన్సీ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం, ప్రభుత్వ వైద్య సేవలు అందరికీ వేగంగా చేరకపోవడమే ఈ మెడికల్ మాఫియాకు అనుకూలంగా మారింది. తనిఖీలు కఠినతరం చేయాలి: ఒడ్రగ్స్ ఇన్‌స్పెక్టర్లు, డిఎంహెచ్ఓ బృందాలు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు క్లినిక్‌లు, ఫార్మసీలలో ఆకస్మిక తనిఖీలు చేపట్టాలి. దేవరకొండ ఏరియా ఆసుపత్రితో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, నిపుణుల లభ్యతను పెంచి, అత్యవసర వైద్య సేవలను బలోపేతం చేయాలి. నకిలీ డాక్టర్ల వద్దకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ఏ సమస్య వచ్చినా ప్రభుత్వ వైద్యులను మాత్రమే సంప్రదించాలని గ్రామాల్లో చైతన్య కార్యక్రమాలు నిర్వహించాల్సిన బాధ్యత యంత్రాంగంపై ఉంది.

# వర్షాభావ పరిస్థితుల్లో ఆరుతడి పంటలే శ్రేయస్కరం

### -నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

అక్షరకలం నల్లగొండ

వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటితో సాగు చేసే పంటల వైపు జిల్లా రైతులు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్లగొండ మండలం ,కంచనపల్లి గ్రామంలో కంది పంటను సాగు చేసిన రైతుల వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరు తడి పంటలు సాగు చేస్తున్నందుకు రైతులను అభినందించారు. జిల్లా రైతులు వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా కంది, పెసర, మినుము, నువ్వులు, జొన్న, సజ్జ వంటి ఆరుతడి పంటలను సాగు చేసి నీటి వినియోగాన్ని తగ్గిస్తూ స్థిరమైన ఆదాయాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ వానాకాలంలో ఎల్‌నినో ప్రభావం కారణంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా రైతులు తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలను సాగు చేయాలని , వరి పంటకు బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని జిల్లా కలెక్టరు తెలిపారు . ఈ మేరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా రైతులకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. ఈ సందర్భంగా డ్రాగన్



ఫ్రూట్ రైతు అజేందర్ రెడ్డి, కంది రైతు దంపతులు అంజయ్య పార్వతమ్మ లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, ఉద్యాన శాఖ డిడి శేఖర్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# చెత్తతో "ఆదాయం" బొట్టుతో "బంగారం"

**-గ్రామాల స్వయంసమృద్ధికి వినూత్న ఆలోచనలు అమలు చేయాలి**

**-కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపు**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

గ్రామాలకు స్థిరమైన ఆదాయం వచ్చేలా వినూత్న ఆలోచనలతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్గొండ మండల పరిషత్ కార్యాలయంలో వి బి-జీ రాం-జీ, జలసిరి పనులపై గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, టెక్నికల్ సిబ్బందికి నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. వి బి.జీ రాం-జీ పనుల్లో భాగంగా గ్రామాల్లో ఇంకుడు గుంతలు, ఊట కుంటలు, నిర్మించి ప్రతి నీటి చుక్కను ఒడిసిపట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. గ్రామాల్లో నీటి కొరత లేకుండా ఉండే విధంగా జల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి గ్రామంలో ప్రజలతో



చర్చించి గ్రామానికి అవసరమైన పనులను గుర్తించి వాటిపై అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు కేవలం పత్తి పంటపైనే ఆధారపడకుండా కందులు, పెసర్లు, సజ్జలు, కొర్రలు వంటి ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలలో ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా చూడాలని, చెత్త వల్ల జ్వరాలు సోకే అవకాశం ఉందని, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్లాస్టిక్ ని సేకరించి అమ్మితే గ్రామానికి ఆదాయం



వస్తుందని, గ్రామాలు అభివృద్ధి చెందాలంటే ఏం చేయాలో ఆలోచించాలని, ప్రజా ప్రతినిధుల సహకారంతోపాటు, మన వంతుగా గ్రామానికి ఏం చేస్తున్నామో ఆలోచించాలని, ఇందులో భాగంగా రైతులను కూడా ప్రోత్సహించాలని, ఫుడ్ ప్రాసెసింగ్ గోదాముల నిర్మాణం కోల్డ్ స్టోరేజ్ వంటి వాటి వల్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని, తద్వారా గ్రామాలు ముందుకు వెళ్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ శంకర్ నాయక్, ఎంపీడీవో యాకూబ్ నాయక్, సర్పంచులు, కార్యదర్శులు టెక్నికల్ సిబ్బంది హాజరయ్యారు.

# పంట మారింది... "బాట మారాలి"

**-ఆరుతడితోనే రైతులకు మేలు**

**-కలెక్టర్ చంద్రశేఖర్**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటల వైపు వెళ్లాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. కొంతమంది రైతులు ఇదివరకే పత్తి, కంది వంటి పంటలు సాగు చేయడం జరిగిందని, అలాంటి పంటల్లో అంతర పంటలు వేసుకోవాలని, తద్వారా పంటల సాగు ఖర్చు తగ్గుతుందని తెలిపారు. మంగళవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్వహించిన "రైతు నేస్తం 100 వ ఎపిసోడ్" కార్యక్రమానికి హైదరాబాద్ నుండి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరు కాగా, జిల్లాలోని దోమలపల్లి రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమానికి హాజం య్యారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యక్రమానికి హాజరైన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అల్పపీడనద్రోణి వల్ల సెప్టెంబర్ మాసంలో కూడా వర్షాలు వచ్చే అవకాశం లేదని, అంతేకాక ఎగువ న ఉన్న కర్ణాటక, మహారాష్ట్ర లలో కూడా వర్షాలు లేనందున, శ్రీశైలం ప్రాజెక్టు నిండే అవకాశం లేదని,అందువల్ల నల్గొండ జిల్లాకు జీవనాధారమైన నాగార్జునసాగర్, ఏ ఎంఆర్పి ప్రాజెక్టులు కూడా నిండే పరిస్థితి లేదని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని వాస్తవ పరిస్థితులను గమనించి ఆరు తడి పంటలు వేసుకోవాలని చెప్పారు. ఇదివరకే పత్తి,కంది



పంటలు వేసుకున్న వారు అంతర పంటలు వేసుకోవచ్చని సూచించారు. వీటితోపాటు, ఉద్యాన పంటలు, కూరగాయల సాగు చేయవచ్చని, ప్రభుత్వం సబ్సిడీపై బిందు పరికరాలను అందజేస్తుందని తెలిపారు. రైతులు ఆరుతడి పంటల కింద సజ్జ, కొర్రలు ,సామలు వంటి పంటలను సాగు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ సదుపాయాలు కల్పించే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు "రైతు నేస్తం 100వ ఎపిసోడ్" లో మాట్లాడుతూ రైతు నేస్తం ద్వారా ఎప్పటి కప్పుడు రైతులకు వాతావరణ పరిస్థితులు, సాగు పద్ధతులు, పంటలు, ఎరువులు, నూతన విషయాలన్నీ రైతుల ముందు ఉంచడం జరుగు తుందని, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారుల సూచనలు, ఆలోచనలు ,అలాగే రైతుల అభిప్రా యాలను పంచుకునేందుకు రైతు వేదికలు సమన్వయ వేదికలుగా ఉన్నాయని, రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. ప్రస్తుత




వాతావరణ పరిస్థితుల దృష్ట్యా బోర్లు, ఎత్తిపోతల పథకాల కింద, అలాగే సాధారణ వ్యవసాయం ఎలా చేయాలో కూడా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు తెలియజేస్తారని చెప్పారు. ఎల్ నినో దృష్ట్యా రైతులు ఉద్యాన పంటలు,ఆరు తడి పంటల వైపు వెళ్లాలని, సజ్జలు ,సామలు, కొర్రలు వంటి పంటలు నెలరోజుల వరకు నీళ్లు లేకున్నా పండుతాయని, వీటిని అంతర పంటలుగా వేసుకోవచ్చని ,అంతేకాక ఆయిల్ ఫామ్ వల్ల స్థిరమైన ఆదాయం వస్తుందని, ఆయిల్ పామ్ తోటలు సాగుకు పురుగుల బెడద, ఎలిమినో , కోతుల బెడద వంటివి ఉండదని అన్నారు .రైతు నేస్తం ద్వారా అందించే వ్యవసాయ యాంత్రీకరణ, పద్ధతులు తెలుసుకుంటూ వ్యవసాయం సాగు చేస్తే త్వరగా వ్యవసాయం ముందుకు వెళుతుందని, రైతులు కష్టాల భారం నుండి తప్పించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, జిల్లా హార్టికల్చర్ డిడి శేఖర్, హార్టికల్చర్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాంపల్లిలో 'తెలంగాణ జలసిరి'పై అవగాహన సదస్సు

**-ఎల్నినో ప్రభావం -- కరువు నివారణే ధ్యేయంగా ముందస్తు చర్యలు**

**-అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి హరీశ్ కుమార్ వి.బి.జి. రాంజీ పిలుపు**

అక్షరకలం నాంపల్లి

నాంపల్లి మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు, పంచాయతీ సిబ్బందికి 'తెలంగాణ జలసిరి' పథకంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి హరీశ్ కుమార్ వి.బి.జి. రాంజీ గారు ముఖ్య అతిథిగా హాజరై దిశానిర్దేశం చేశారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలసి 'తెలంగాణ జలసిరి' ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడూ, ఈ సంవత్సరం ఎల్నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు ఏర్పడి, కరువు, తీవ్ర నీటి ఎద్దడి వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీనిని ఎదుర్కొనేందుకు వి.బి.జి. రాంజీ పథకం అనుసంధానంతో గ్రామీణ ప్రాంతాల్లో కింద పేర్కొన్న జల సంరక్షణ నిర్మాణాలను యుద్ధపాతిపదికన వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఇంటింటి ఇంకుడు గుంత 4ట్ ఐ 4ట్ ఐ 6ట్ కొలతలతో గులక రాళ్లతో నిర్మాణం --- అంచనా వ్యయం రూరూ.6,588 కమ్యూనిటీ ఇంకుడు గుంత ప్రతి వార్డులో 2ఎ ఐ 2ఎ ఐ 2ఎ కొలతలతో నిర్మాణం. అంచనా వ్యయం రూ.15,809 బోర్‌వెల్ రీచార్జ్ కట్టడాలు ఎండిపోయిన బోర్ల వద్ద 2.4ఎ ఐ 2.4ఎ ఐ 6ఎ కొలతలతో నిర్మాణం అంచనా వ్యయం 43,580 రూఫ్‌టాప్ వాటర్ హార్వెస్టింగ్ ప్రభుత్వ కార్యాలయాలపై 2ఎ ఐ 2ఎ ఐ 2ఎ కొలతలతో నిర్మాణం --- అంచనా వ్యయం రూ.?9,938 డ్రైన్



అండ్ సోక్ పిట్ 4.5ఎ ఐ 4.5ఎ ఐ 2ఎ కొలతలతో నిర్మాణం --- అంచనా వ్యయం రూ. 92,747 కాగా ఈ అవగాహన సదస్సులో ఎంపీఓ మధు, ఏపీఓ గుంటక వెంకటేశం, ఏఈపీఆర్ జీవన్ రావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వరులు, ఏపీఎం శోభారాణి, ఈసీ ఎం. లింగయ్యలతో పాటు మండల ంలోని అన్ని గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు,సీసీలు ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలు పాల్గొన్నారు.

## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ప్రభుత్వ విప్ వేముల వీరేశం

అక్షర కలం : నకరేకల్ నియోజకవర్గం

మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నకిరేకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ వేముల వీరేశం అన్నారు నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 15, 16, 18, 19, 20 వార్డుల మహిళలకు ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఇందిరా మహిళా శక్తి చీరలను మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఉచిత బస్సు ప్రయాణంతో పాటు నాణ్యమైన ఇందిరా మహిళా శక్తి చీరలు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన బతుకమ్మ చీరలు నాణ్యత లేకపోవడం వల్ల ప్రజలకు ఉపయో గపడలేదని విమర్శించారు. రూ.21 కోట్లతో నకిరేకల్ పట్టణంలో డ్రెయినేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, ?ఇందిరమ్మ ఇండ్లు, నకిరేకల్ పట్టణానికి 800 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు త్వరలోనే 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభిస్తామని, అలాగే పట్టణానికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరు చేస్తామని పేర్కొన్నారు.. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు



ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలపై అవగాహన

**-సర్పంచ్ అలవేలు మంగ**





అక్షరకలం బిబినగర్

యదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో తడి, పొడి చెత్తతో పాటు నాలుగు రకాల చెత్తను వేరుచేయడం, ఇండ్లలో ఇంకుడు గుంతల ఏర్పాటుపై ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు, మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే వన మహోత్సవంలో భాగంగా సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్ మొక్కలు నాటి, గ్రామ ప్రజలకు ఉచితంగా మొక్కలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో

**-ఉప సర్పంచ్ జాన సత్యనారాయణ**

వార్డు సభ్యులు రామిడి కుమార్ రెడ్డి, తరుపునూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, కసగొని అరుణ సత్యం గౌడ్, అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు ఇందిరమ్మ కమిటీ సభ్యులు: దోనకొండ శ్రీనివాస్, గొలనుకొండ అనిత మహేష్ వీరితో పాటు మహిళా సంఘాల ప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, గ్రామ మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల హక్కుల పరిరక్షణకు ఉద్యమించాలి

**-జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ**




అక్షర కలం, చౌటుప్పల్

సంస్థాన్ నారాయణపురం మహిళల హక్కుల పరిరక్షణ,సమానత్వం,సామాజిక న్యాయం సాధన కోసం జాతీయ మహిళా సమైక్య ఉద్యమాలను మరింత ముందుకు తీసుకెళ్లాలని జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ పిలుపునిచ్చారు.మండల కేంద్రంలో నిర్వహించిన జాతి మహిళా సమాఖ్య మండల మహాసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న వివక్ష వేధింపులు,అరికట్టేందుకు మహిళలు సంఘటితంగా ఉద్యమించాలని అన్నారు.మహిళలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరూ తెలుసుకొని వాటి సాధన కోసం పోరాల్సిన అవసరం ఉందని అన్నారు.మహిళల ఆర్థిక సామాజిక రాజకీయ సాధికారపై సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు.గ్రామస్థాయి నుంచి మహిళా సమాఖ్యను బలోపేతం చేస్తూ ప్రతి సమస్యపై ప్రజాస్వామ్య బద్దంగా పోరాటాలు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు.మహిళల,ఉపాధి,ఆరోగ్యం,విద్య భద్రత అంశాల్లో ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కురు మిద్ద వినోద,గంగపురం లక్ష్మీదేవి, ఒచిలువేరుఅరుణ, రాములమ్మ, వనజ, ప్రశాంతి, అనసూయ,కలకొండ పరమేశ్వరి, సువర్ణ,వినోద, కవిత, మహిళా కార్యకర్తలు, తదితరులు,పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

అక్షరకలం బిబినగర్



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన నిరుపేద, కీర్తిశేషులు గొట్టెముక్కుల సుగుణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ బాధిత కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం అందించి మనోధైర్యాన్ని నింపారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి రూ.5,000, గూడూరు గ్రామపంచాయతీ పాలకవర్గం: రూ.8,000 ఈ సందర్భంగా నాయకులు, పాలకవర్గ సభ్యులు సుగుణమ్మ చిత్రపటానికి అంజలి ఘటించి ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు రామిడి కుమార్ రెడ్డి, తూరుపు నూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, కసగొని అరుణ సత్యం గౌడ్, అంకర్ల శ్రీనివాస్, దొనకొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

# సమగ్ర ఓటరు సర్వే పైన సమీక్ష....



కొల్చారం, జూలై 28(అక్షర కలం):
కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలో వంద శాతం ఓటర్ సమగ్ర సర్వే పూర్తయిన సందర్భంగా మంగళవారం బిఎల్వోలు, వివిధ రాజకీయ పార్టీల బూత్ అధ్యక్షులు వివిధ రాజకీయ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని పోతంశెట్టిపల్లి సర్పంచ్ దయాకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి కొల్చారం మండలం డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, ఆర్ఐ మేడం , జిపిఓ రవీందర్ రావడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్, నంగునూరు గౌరీ శంకర్, గడ్డమీది నరసింహులు, కొమ్ముల రాజా గౌడ్, గొల్ల ఎగొండ, సాయిని నర్సింలు, బిఎల్వోలు అనిత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన హోంగార్డు కుటుంబానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా బాండ్ అందజేత

గద్వాల్ టౌన్ అక్షరకలం:



అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి అండగా జిల్లా పోలీస్ శాఖలి జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బాండ్ అందజేత జోగులాంబ గద్వాల్ జిల్లాలో అనారోగ్య కారణాలతో గత ఏడాది ఏప్రిల్ 18న మృతి చెందిన హోంగార్డు ఎం. ప్రవీణ్ కుమార్ కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5 లక్షల ఎక్స్గ్రేషియా మొత్తానికి సంబంధించిన బాండ్‌ను జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు అందజేశారు. ఈ మేరకు జూలై 22న మృతుడి భార్య వి. కవిత ఖాతాలో రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా మొత్తం జమ కాగా, అందుకు సంబంధించిన బాండ్‌ను హోంగార్డు ఇన్‌చార్జ్ ఆర్ఐ. టి. వెంకటేష్ ఆధ్వర్యంలో మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. విధి నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖకు సేవలందించిన ప్రవీణ్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందడంతో, ఆయన కుటుంబానికి ప్రభుత్వం అందించిన ఎక్స్గ్రేషియా ఆర్థిక సహాయం కొంత మేరకు అండగా నిలిచిందనీ ఆయన తెలిపారు ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున మృతుడి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ, వారి సంక్షేమానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని అధికారులు తెలిపారు.

## పెద్ది.సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించిన -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,

వనపర్తి జూలై 28 ప్రతినిధి అక్షర కలం వై రమేష్,



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారుడు,మాజీ ఎం.ఎల్.ఏ పెద్ది.సుదర్శన్ రెడ్డి ఇటీవలి గుండె పోటుకు గురై హైదరాబాద్ లోని యశోద ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం విదితమే. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం ఆసుపత్రిలో పెద్ది.సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని వారి సతీమణి పెద్ది.స్వప్న కుమారుడు, కూతురు,కుటుంబసభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని పెద్ది.సుదర్శన్ రెడ్డి తెలంగాణ ప్రజల ఆశీస్సులతో త్వరలో కోలుకుని ప్రజాసేవలో ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అని జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తెలిపారు

# ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులకు గౌరవ వేతనం మంజూరు చేయాలి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 28:



రాష్ట్రంలోని ఉప సర్పంచ్ లకు నెలకు 5 వేల రూపాయలు, వార్డు సభ్యులకు 3 వేల వేతనాలు మంజూరు చేయాలని ఉపసర్పంచ్ ఫోరం జిల్లా అధ్యక్షుడు అనుమాండ్ల విక్రమ్ డిమాండ్ చేశారు. ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యుల సమస్యల పరిష్కారం కోసం ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత కార్యాలయల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు విక్రమ్ మాట్లాడుతూ, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులకు గౌరవ వేతనం తోపాటు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన, ప్రమాదానికి గురైన సందర్భాల్లో ఉప సర్పంచ్ లకు 5 లక్షల రూపాయలు, వార్డు సభ్యులకు 3 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందజేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధి పనుల శిలా ఫలకాలపై ఉపసర్పంచ్, వార్డు సభ్యుల పేర్లను పొందుపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రవీందర్, జిల్లా ఉపాధ్యక్షురాలు స్రవంతి, జిల్లా వ్యాప్తంగా ఉన్న ఉప సర్పంచ్ లు, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ చికిత్సలో అత్యాధునిక విప్లవం 'హైపర్‌సైట్'

## -ణతీ. స్రవంతి క్యాన్సర్ స్పెషలిస్ట్

అక్షర కలం నాగర్ కర్నూల్ ప్రతినిధి :
సైడ్ ఎఫెక్ట్స్ తగ్గించే అడాప్టివ్ రేడియేషన్ థెరపీ క్యాన్సర్ మహమ్మారి అనగానే ఒకప్పుడు భయం కానీ ఇప్పుడు అత్యాధునిక వైద్య పరిజ్ఞానంతో ఆ భయాన్ని పారద్రోలే రోజులు వచ్చాయి.క్యాన్సర్ చికిత్స అనగానే రోగులను తీవ్రంగా వేధించేది రేడియేషన్ వల్ల వచ్చే సైడ్ ఎఫెక్ట్స్(దుష్ప్రభావాలు) కానీ, సరికొత్త సాంకేతికత 'హైపర్‌సైట్' మెషిన్ రాకతో క్యాన్సర్ చికిత్సలో నవశకం మొదలైందని, దీని ద్వారా సైడ్ ఎఫెక్ట్స్ దాదాపు లేకుండా సురక్షితంగా చికిత్స అందించవచ్చని యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ స్రవంతి స్పష్టం చేశారు.క్యాన్సర్ ముప్పు, కారణాలు, నూతన చికిత్సా విధానాలపై ఆమె పలు కీలక విషయాలను పంచుకున్నారు. 'హైపర్‌సైట్'తో అద్భుత ప్రయోజనాలు క్యాన్సర్ కణాలను అంతం చేసే రేడియేషన్ థెరపీలో అడాప్టివ్ థెరపీ అనేది ఒక గొప్ప విప్లవమని డాక్టర్ స్రవంతి అభివర్ణించారు. అధునాతన 'హైపర్‌సైట్' మెషిన్ ద్వారా జరిగే ఈ చికిత్సలో అనేక సానుకూల అంశాలు ఉన్నాయని తెలిపారు సైడ్ ఎఫెక్ట్స్‌కు చెక్ ఈ నూతన విధానం ద్వారా చికిత్స చేయడం వల్ల రోగుల్లో 40% వరకు సైడ్ ఎఫెక్ట్స్ తగ్గుతాయి.అనవసరమైన కణజాలంపై రేడియేషన్ పడకుండా ఇది కాపాడుతుంది.బ్రీతింగ్ కంట్రోల్: రోగి శ్వాసను నియంత్రిస్తూ కచ్చితత్వంతో చికిత్స చేయడం దీని ప్రత్యేకత. దీనివల్ల చుట్టుపక్కల ఉండే ఆరోగ్యకరమైన అవయవాలకు ఎలాంటి నష్టం వాటిల్లదు.గంటల తరబడి యంత్రాల మీద ఉండాల్సిన అవసరం లేకుండా, ఈ ఆధునిక యంత్రం ద్వారా చికిత్స చాలా త్వరగా, సౌకర్యవంతంగా పూర్తవుతుంది.స్త్రీ, పురుషుల్లో క్యాన్సర్‌కు ప్రధాన కారణాలు ఇవే ప్రస్తుత రోజుల్లో క్యాన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతుండటానికి ప్రధానంగా మన జీవనశైలిలో వస్తున్న పెను మార్పులే కారణమని విశ్లేషించారు.పురుషుల్లో



మగవారిలో ఎక్కువగా ధూమపానం అలవాటు వల్లే శ్వాసనాళ,ఊపిరితిత్తుల క్యాన్సర్లు వస్తున్నాయి. పొగతాగడం మానేయడం ద్వారా ఈ ముప్పును చాలా వరకు నివారించవచ్చు. స్త్రీలలో మహిళల్లో రొమ్ము క్యాన్సర్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయి. అయితే ఇందులో సుమారు 10 శాతం కేసులు జన్యుపరమైన కారణాల వల్ల వస్తుండగా, మిగిలినవి జీవనశైలి, స్థూలకాయం తదితర కారణాల వల్ల వస్తున్నాయి ఈ సమావేశంలో సిబ్బంది సుదర్శన్ రెడ్డి ,రాజు తదితరులు పాల్గొన్నారు

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహణ

రంగారెడ్డి :అక్షర కలం
మైలార్‌దేవ్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో హెపటైటిస్ వ్యాధిపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ, హెపటైటిస్ అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే తీవ్రమైన వ్యాధి అని, సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవడం, చికిత్స పొందడం ద్వారా దీనిని నియంత్రించవచ్చని తెలిపారు. ముఖ్యంగా హెపటైటిస్--బి వ్యాక్సిన్ తీసుకోవడం, పరిశుభ్రమైన ఆహారం మరియు తాగునీటిని వినియోగించడం, సురక్షిత రక్త మార్పిడి, సురక్షిత ఇంజెక్షన్ల వినియోగం వంటి జాగ్రత్తలు పాటించడం ద్వారా హెపటైటిస్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రజలు హెపటైటిస్ లక్షణాలపై అప్రమత్తంగా ఉండి, ఏవైనా అనుమానాలు ఉన్నట్లయితే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా పరీక్షలు చేయించుకుని అవసరమైన వైద్య సేవలను పొందాలని సూచించారు. హెపటైటిస్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రాకేష్, డాక్టర్ జ్యోతిబాయి, డాక్టర్ సమీనా, వైద్య అధికారి డాక్టర్ రేఖ, ఆరోగ్య సిబ్బంది పాల్గొని హెపటైటిస్



వ్యాధి నివారణ, లక్షణాలు, చికిత్స, టీకాల ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి సమాచార కరపత్రాలను పంపిణీ చేసి ఆరోగ్య ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం:

## -ప్రజావాణిని పరిశీలించిన హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్:

హైదరాబాద్, జూలై 28:( అక్షర కలం న్యూస్ ):
ప్రజా సమస్యలకు వేగవంతమైన పరిష్కారం అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని హైదరాబాద్ జిల్లా ఇంచార్జి, బీసీ సంక్షేమం మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం ప్రజా భవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ప్రజావాణికి వచ్చిన ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రధానంగా భూ సమస్యలు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, డబుల్ బెడ్ రూమ్ గృహాలు, రెవెన్యూ, మున్సిపల్, సంక్షేమం తదితర వివిధ శాఖలకు సంబంధించిన ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించి, అర్హులైన ప్రతి దరఖాస్తుదారుడికి



న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రవాసి ప్రజావాణి ద్వారా విదేశాల్లో ఉపాధి, ఉద్యోగాలు, ఇతర కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న తెలంగాణ ప్రజల వినతులను కూడా మంత్రి పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణిలో ప్రజల నుంచి ప్రతిరోజూ అందుతున్న వినతులు, వాటి పరిష్కార స్థితి, శాఖల వారీగా తీసుకుంటున్న చర్యలపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి వినతిని బాధ్యతాయుతంగా



పరిశీలించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి విద్యాసాగర్‌లతో మంత్రి మాట్లాడి ప్రజావాణి నిర్వహణ, సమస్యల పరిష్కార ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటోందని, ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతికి పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కారం అందేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# వ్యవసాయ సాంకేతికత వైపు ప్రభుత్వం అడుగులు....

## -రైతు నేస్తం కార్యక్రమంతో రైతాంగానికి వ్యవసాయ విషయాల పట్ల స్పష్టమైన అవగాహన....

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.....

మెదక్, జూలై 28(అక్షరకలం):-
వ్యవసాయ సాంకేతికత వైపు ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.హైదరాబాదు నుంచి, మంగళవారం మంత్రి వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల్లోని మండలాల రైతు వేదికల ద్వారా అధికారులు, రైతులతో రైతు నేస్తం 100వ ఎపిసోడ్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, వ్యవసాయాన్ని సులభంగా, లాభసాటిగా మార్చేందుకు సాంకేతికతను వ్యవసాయ రంగానికి జోడించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఆరుతడి పంటలు సాగు చేయాలన్నారు. ఉద్యానవన పంటల సాగుపై రైతులు దృష్టి పెట్టాలన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల అధిక లాభాలు వస్తాయని వివరించారు. నేల స్వభావం, నీటి లభ్యత, దిగుబడి, మార్కెటింగ్ సౌకర్యం, తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటలు సాగు చేయాలన్నారు. ప్రతి రైతు పంట మార్పిడి విధానాలు పాటించాలని పేర్కొన్నారు. మోతాదుకు మించి ఎరువులను వాడరాదని తెలిపారు.రైతు నేస్తం కార్యక్రమం ద్వారా ప్రపంచ సమాచారాన్ని మొత్తం రైతు ముంగిట్లో ఉంచుతున్నామని అన్నారు. ముమ్ముందు రైతులు పెద్ద సంఖ్యలో రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా రైతుల్లో పంటలకు సంబంధించి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. మండల స్థాయి వ్యవసాయ అధికారులంతా తప్పనిసరి ప్రతిరోజు రైతుల మధ్య ఉండాలని చెప్పారు. మంత్రితో నేరుగా, మండలాల నుంచి రైతువేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరైన పలువురు రైతులు మాట్లాడుతూ, వారు అవలంబించిన పంట మార్పిడి విధానాలు, పొందిన లబ్ధి వివరాలు పంచుకున్నారు. పలువురు ఆదర్శ రైతులను మంత్రి సన్మానించారు.

**- రామాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి.....**

మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ రైతు వేదికలో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో రైతులందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారని అన్నారు. రైతు నేస్తం కార్యక్రమం ద్వారా



వ్యవసాయ సంబంధ అనేక అంశాలపై రైతులకు విస్తృత అవగాహన కలుగుతుందని చెప్పారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను బట్టి పంటలు సాగుచేసుకోవాలని రైతులకు సూచించారు.జిల్లాలో కోతుల సమస్య నివారించేందుకు ప్రణాళికలు చేస్తున్నామని, కోతుల నివారణ కోసం జిల్లా అధికారులు ఆదిలాబాద్ జిల్లాను త్వరలో పర్యటిస్తారు అన్నారు. కోతుల నివారణకు అదిలాబాద్ జిల్లాలో అవలంబించిన పద్ధతులను అధ్యయనం చేసి మెదక్ జిల్లాలో ప్రతిష్టమైన ప్రణాళికతో కోతుల నివారణ చేయనున్నట్లు తెలిపారు.అనంతరం ఉత్తమ రైతులు, వ్యవసాయ అధికారులను అభినందించి, వారికి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ ఉద్యానవన పంటల అధికారి ప్రతాప్ సింగ్, రామయంపేట మున్సిపల్ చైర్ పర్సన్ , వైస్ చైర్మన్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన....

**-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి.....**

**-సంక్షేమ హాస్టల్లో కనీస వసతులు కల్పించాలి....**

**-యుఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్.....**

మెదక్, జూలై 28(అక్షర కలం):-

మెదక్ జిల్లాలో 21 మండల కేంద్రంలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ రాని పరిస్థితి నెలకొందని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జగన్ అన్నారు. ఈ సందర్భంగా యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి జాయింట్ కలెక్టర్ గారికి 26 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని



అందజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు కూడా విద్యాశాఖ మంత్రినీ కేటాయించకపోవడంతో విద్యారంగం మొత్తం ఎక్కడ వేసినా గొంగడి అక్కడే అన్నట్లుగా పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం లేక విద్యార్థులు ఆకలికి అలమటిస్తున్నారని ఆయన అన్నారు. మెదక్ జిల్లాలో సంక్షేమ హాస్టల్ల పరిస్థితి దారుణంగా ఉందని మెను ప్రకారం భోజనం పెట్టడం లేదని ఆయన అన్నారు కేజీబీవీ హాస్టల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి ప్రతి హాస్టళ్లకు ఇప్పటివరకు కూడా సామాగ్రి అందడం లేదని ఆయన అన్నారు. మారుమూల గ్రామాలకు బస్సులు




తిరగడం లేదని ఆయన అన్నారు. పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై డిఇఓ పట్టించుకోవడంలేదని అధిక ఫీజులను అరికట్టాలని అన్నారు. జిల్లాలో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని అద్దె భవనాలలో నడుస్తున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్ల ముట్టడి చేపట్టడం జరుగుతుందని మెదక్ జిల్లాలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా సమస్యలపై నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా సహాయ కార్యదర్శి భూపాల్,నాయకులు అభి, ప్రవీణ్, వినయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షించిన జిల్లా కలెక్టర్:

నారాయణపేట జిల్లా ప్రతినిధి,( జులై,28) అక్షర కలం:

రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని 'రైతు నేస్తం' కార్యక్రమం చేర వేస్తోందని జిల్లా కలెక్టర్ ప్రియాంక అన్నారు. మంగళ వారం నారాయణ పేట మండలంలోని జాజాపూర్ రైతు వేదికలో రైతు నేస్తం 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని రైతులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ వీక్షించారు.

**-ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...**

శాస్త్రీయ వ్యవసాయమే ప్రభుత్వ లక్ష్యం అని, రైతులకు వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరవేయడం, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై అవగాహన కల్పించడం, వ్యవసాయంలో శాస్త్రీయ విధానాలను ప్రోత్సహించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమం విజయవంతంగా 100వ ఎపిసోడ్ను పూర్తి చేసుకుందన్నారు. రైతులకు సరైన సమయంలో సరైన సాంకేతిక సలహాలు అందించడం ద్వారా వ్యవసాయ రంగంలో గణనీయమైన మార్పులు తీసుకురావచ్చని ఆమె తెలిపారు. దరైతులు సంప్రదాయ సాగు విధానాలతో పాటు శాస్త్రీయ పద్ధతులను అవలంబిస్తే ఉత్పాదకత పెరగడంతో పాటు సాగు వ్యయాన్ని కూడా తగ్గించుకోవచ్చన్నారు. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతుల ఆదాయాన్ని పెంచేందుకు పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వ్యవసాయ శాస్త్రవేత్తలు, నిపుణులు, వ్యవసాయ అధికారులు నేరుగా రైతులతో మాట్లాడి పంటల సాగు, తెగుళ్ల నివారణ, వాతావరణ మార్పులు, నీటి యాజమాన్యం, వ్యవసాయ యాంత్రీకరణ, ఉద్యాన పంటలు, పశుసంవర్ధక రంగం, మత్స్యశాఖ, ప్రకృతి వ్యవసాయం, సేంద్రీయ సాగు, విలువ ఆధారిత



వ్యవసాయం వంటి అనేక అంశాలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నారని ఆమె చెప్పారు. అనంతరం జిల్లాలో ముగ్గురు ఆదర్శ రైతులు, ఇద్దరు వ్యవసాయ విస్తీర్ణ అధికారులను మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్ తో కలిసి కలెక్టర్ సన్మానించారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన విత్తన మేళా ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్ వ్యవసాయ శాఖ ఎవో, తదితరులు పాల్గొన్నారు.

# గురు బ్రహ్మా.. గురు విష్ణు.. గురు దేవో మహేశ్వరః

**-నేడు గురు పౌర్ణమి.. గురువులకు కృతజ్ఞతలు తెలిపే పవిత్ర దినం**

కరీంనగర్, జూలై28 ( అక్షర కలం ):


ఆషాఢ పౌర్ణమి సందర్భంగా దేశవ్యాప్తంగా నేడు గురు పౌర్ణమిని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. జ్ఞానాన్ని అందించి జీవితానికి దిశానిర్దేశం చేసే గురువులను స్మరించుకుంటూ శిష్యులు ప్రత్యేక పూజలు, సత్కారాలు నిర్వహిస్తున్నారు. భారతీయ సంస్కృతిలో గురువుకు దైవంతో సమానమైన స్థానం ఉండగా, ఈ రోజు గురుభక్తి, కృతజ్ఞతలకు ప్రతీకగా నిలుస్తుంది. గురు పౌర్ణమి రోజున భక్తులు తమ గురువులను దర్శించుకుని పాదపూజ చేస్తారు. కొత్త వస్త్రాలు, పుష్పాలు, ఫలాలు, దక్షిణ తాంబూలాలతో గురువును సత్కరిస్తారు. గురు గీత, గురు స్తోత్రం, దత్తాత్రేయ స్తోత్రం పారాయణ చేస్తారు. విద్యార్థులు ఈ రోజు ప్రత్యేకంగా సరస్వతీ దేవితో పాటు హయగ్రీవ స్వామిని పూజిస్తారు. ఎందుకంటే హయగ్రీవుడు జ్ఞానానికి అధిపతి. ఈ రోజు సత్యనారాయణ వ్రతం చేయడం, దానధర్మాలు చేయడం, అన్నదానం చేయడం వల్ల విశేష ఫలితం వస్తుందని పెద్దలు చెబుతారు. రాత్రి సమయంలో చంద్రుని కిరణాలలో కూర్చుని లలితా సహస్రనామ పారాయణ చేస్తే మానసిక ప్రశాంత లభిస్తుందని కూడా ఒక నమ్మకం. గురువు చూపిన బాటలో నడవాలని, ఆయన ఆశీస్సులు పొందాలని ప్రతి ఒక్కరూ సంకల్పం చేసుకునే రోజు ఇది. గురువుల ఆశీర్వాదం ఉంటే జీవితంలో ఎటువ ఆటంకాలు వచ్చినా వాటిని అధిగమించవచ్చు

**-వ్యాస మహర్షి జయంతిగానే గురు పౌర్ణమి :**

గురు పౌర్ణమిని వ్యాస పౌర్ణమి అని కూడా పిలుస్తారు. వేదాలను నాలుగు భాగాలుగా విభజించి, 18 పురాణాలు, మహాభారతాన్ని రచించిన మహర్షి వేదవ్యాసుడి జన్మదినం ఇదే కావడంతో ఆయనకు నివాళిగా ఈ రోజును గురు పౌర్ణమిగా జరుపుకుంటారు. భారతీయ జ్ఞాన సంపదను ప్రపంచానికి అందించిన మహర్షి వ్యాసుడిని ఆదిగురువుగా భావిస్తారు.

**-గురువు అంటే చీకటిని తొలగించేవాడు :**

అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన మార్గంలో నడిపించే వ్యక్తే గురువు. విద్యతో పాటు విలువలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసాన్ని నేర్పించి సమాజానికి ఉత్తమ పౌరులను అందించే మహోన్నత బాధ్యత గురువులది. ఆచారాలు, సంప్రదాయాలు గురు పౌర్ణమి రోజున శిష్యులు తమ గురువులను ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా స్మరించుకుంటూ ఆశీర్వాదాలు పొందుతారు. పూలమాలలు సమర్పించడం, పాదపూజ చేయడం, గురు దక్షిణ ఇవ్వడం, విద్యాభ్యాసంలో మరింత శ్రద్ధ చూపుతామని ప్రతిజ్ఞ చేయడం వంటి సంప్రదాయాలు కొనసాగుతున్నాయి.




విద్యాసంస్థలు, ఆశ్రమాలు, ఆధ్యాత్మిక కేంద్రాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**-నేటి తరానికి సందేశం :**

సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా గురువు స్థానాన్ని ఏదీ భర్తీ చేయలేదని విద్యావేత్తలు చెబుతున్నారు. పుస్తకాలు జ్ఞానాన్ని ఇస్తే, గురువు జీవితాన్ని తీర్చిదిద్దుతాడని పేర్కొంటున్నారు. గురువు పట్ల గౌరవం, కృతజ్ఞత, వినయం కలిగి ఉండటం భారతీయ సంస్కృతికి మూల సూత్రమని గుర్తు చేస్తున్నారు. గురు పౌర్ణమి వేడుకల్లో భాగంగా ఉపాధ్యాయులను, గురువులను గౌరవిస్తూ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు, సన్మానాలు ఘనంగా జరుగుతున్నాయి. అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని పంచే గురువుల సేవలను స్మరించుకుంటూ విద్యార్థులు తమ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.

# ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు**

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 28:

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ పురోగతిపై మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్పర్సన్, బూత్ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ,



ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని, ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ లో ఎటువంటి లోపాలు, వ్యత్యాసాలు ఉన్నా వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్లో ఉన్న సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మందమర్రి మండలంలోని



అందుగులపేటలో గల వాసవి పీబీఆర్ఎం రైస్ మిల్లు, లక్ష్మీ గణపతి పీబీఆర్ఎం రైస్ మిల్లులను సందర్శించి పెండింగ్ సీఎంఆర్ (కస్టమ్ మిల్ల్ రైస్) అంశంపై సమీక్షించారు. మిల్లర్లతో మాట్లాడి పెండింగ్లో ఉన్న సీఎంఆర్ను వెంటనే పూర్తి చేసి ప్రభుత్వానికి సకాలంలో అప్పగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట తహశీల్దార్ దిలీప్ కుమార్, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సమీక్ష సభ

**-జలసిరి, ఇందిరమ్మ ఇళ్లపై చర్చ :**



నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై 28) అక్షర కలం:

మరికల్: మరికల్ మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. సుజాత, డిప్యూటీ సీఈఓ (మండల ప్రత్యేక అధికారి, మరికల్) ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశంలో అన్ని శాఖల ప్రగతి నివేదికల ఆధారంగా సమీక్ష జరగగా ముఖ్యంగా ప్రభుత్వ జలసిరి కార్యక్రమంపై ప్రత్యేక చర్చ జరిగింది.

**-సర్పంచుల సూచనలు, గ్రామ కార్యకలాపాలు**

ప్రతి గ్రామంలో పంట కుంటలు, ఊట-కుంటలు, ఇంకుడు గుంతలు తీయించుకోవాలని; వాటి కోసం ప్రతి గ్రామంలో గ్రామసభ నిర్వహించి అభ్యర్థుల పేర్లతో దరఖాస్తులు, గ్రామసభ తీర్మానం తీసుకొని సంబంధిత ఏపీఓకి పంచాయతీ కార్యదర్శి ద్వారా సమర్పించాలన్నారు.

కొన్ని గ్రామాల్లో స్తంభాలు, ట్రాన్స్ఫర్మర్ల తరలింపు, షిఫ్టింగ్ విషయంలో సమస్యలు ఉన్నాయని సర్పంచులు ఆరోపించారు. వెంకటాపూర్, అప్పంపల్లి గ్రామాల సర్పంచులు దీనిపై ఉద్వేగం వ్యక్తం చేశారు.

ఈ అంశాలపై వివరణగా చర్చించిన విద్యుత్ ఏఈ తెలిపారు: ప్రస్తుతం భర్తీ, షిఫ్టింగ్లకు ప్రత్యేక ప్రభుత్వ నిబంధనలు లేకపోవడం వల్ల సర్పంచుల సూచనలను తీసుకుని పై అధికారుల వద్ద ప్రతిపాదనలు సమర్పిస్తానని చెప్పారు.

**-ఇందిరమ్మ ఇళ్లపై సూచనలు**

గతంలో మంజూరు అయిన ఇళ్ల విషయంలోనూ చర్చ జరిగింది. కొన్నిక్షణ ముందు మంజూరు అమౌంట్ నిర్ధారించబడింది; అది ముందే మంజూరై ఉంటే తదనే కొనసాగించరానని మరియు కొత్తగా ఇచ్చే మార్పుల గురించి సంబంధిత అధికారులు వివరించారు.

**-మండల మహిళా సెట్టింగ్**

మండల మహిళా సంఘం (ఎపిఎం) ప్రతినిధులు తెలిపారు: జలసిరి కార్యక్రమంలో ప్రతి మహిళా సంఘానికి రెండు పంట కుంటలు ఇవ్వమన్న లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది; ఆ లక్ష్యాన్ని వ్యక్తీకరించడం కోసం సంఘం పనిచేస్తుందని తెలిపారు. కొంతమంది సర్పంచులు గ్రామస్తులు ప్రభుత్వ సమావేశాలకు, గ్రామసభలకు రాలేదనే ఫిర్యాదు చేయగా, మహిళా సంఘ అఫీసర్లు వారికి సూచనలు చేసి పాల్గొనేటట్టు చూడబోతున్నామన్నారు.

**-అత్యవసర నియామకం, పాల్గొనినవారే**

కార్యాలయంలో పనిచేసే గురురాజా చారి సూపరింటెండెంట్ను ఎం పి డి ఓ గా నియమించినందుకు సర్పంచులు అభినందనలు తెలిపారు. అనంతరం శాలువలు కప్పి గౌరవించారు. అనంతరం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి మొక్కలకు నీళ్లు పోసే కార్యక్రమం నిర్వహించారు. ఈ సమీక్షలో రామకోటి (మండల తాసిల్దార్), జంగం పృథ్వీరాజ్ (ఎం పి డి ఓ), ఇతర మండల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏకరూప దుస్తులు సకాలంలో అందించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**





-అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 28:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న విద్యార్థుల ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఏకరూప దుస్తులను సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కుట్టు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, విద్యార్థుల ఏకరూప దుస్తుల కుట్టు పనులను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడి ఏకరూప దుస్తుల తయారీ పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, ప్రతి విద్యార్థి కొలతలను సరిగ్గా తీసుకుని, వారి కొలతలకు అనుగుణంగా దుస్తులు కుట్టాలని, పనులలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ, ఉపాధి పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. మహిళా సంఘాలకు బ్యాంకులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నాయని, మహిళా సంఘాల సభ్యులు స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సుభాష్, సంబంధిత అధికారులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఉపాధి పనుల్లో అక్రమాలు జరిగితే చర్యలు

### -అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి

### -ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్, చిన్నకోడూరు



అక్షర కలం సిద్దిపేట జూలై 28:

ఉపాధి హామీ పనుల్లో ఆక్రమాలకు పాల్పడితే సహించబోమని, కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం చిన్నకోడూరు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన 17వ విడత ప్రజా వేదికలో పాల్గొన్నారు. డీఆర్డీఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా చూడాలన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఉపాధి హామీ పనులు పారదర్శకంగా చేపట్టాలన్నారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి అధికారుల వరకు ఎవ్వరూ అక్రమాలకు పాల్పడవద్దని సూచించారు. అక్రమాలకు పాల్పడితే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జనార్దన్, ఏపీఓ శ్యామసుందర్ రెడ్డి, టీఏలు, పంచాయితీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో సర్ కార్యక్రమంపై విస్తృత అవగాహన

### -ప్రజా సమస్యలపై కాంగ్రెస్ నిరంతర పోరాటం

### -సిద్దిపేట నియోజక ఇంచార్జ్ పూజల హరికృష్ణ

అక్షర కలం సిద్దిపేట, జూలై 28:



ప్రజల మధ్యే ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం సిద్దిపేట పట్టణంలోని 6, 26, 27, 28 వార్డుల్లో సర్ (SIR) కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలిసి సర్ కార్యక్రమం ఉద్దేశ్యం, దాని ప్రాముఖ్యతను వివరించడంతో పాటు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల అభిప్రాయాలను శ్రద్ధగా విన్న పూజల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనకు కొత్త దిశ లభించిందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని పేర్కొన్నారు.గత పాలనలో ప్రజల సమస్యలు గాలికొదిలేయబడ్డాయని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి వర్గానికి న్యాయం చేసే విధంగా పారదర్శకంగా పాలన సాగిస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటోందని అన్నారు. సిద్దిపేటలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందని, ప్రజల గడపకు చేరి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే తమ రాజకీయ సంస్కృతి అని పూజల హరికృష్ణ పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించి, ప్రజల ఆశీర్వాదాలతో రానున్న రోజుల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ జెండాను మరింత ఎత్తుకు తీసుకెళ్తామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్, ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలీముద్దీన్ అహ్మద్, దాస అంజన్న, మార్క సతీష్, జిల్లా డీసీసీ మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, జిల్లా మైనారిటీ చైర్మన్ రషద్, వాహబ్, ఏఎంసి వైస్ చైర్మన్ బుస్స వంశీ,డీసీసీ వైస్ ప్రెసిడెంట్లు చాంద్ పాషా, ఏళ్ల శ్రీనివాస్ రెడ్డి, గాయసుద్దీన్, కెమ్మసారం రాజేష్ ఖన్నా, అతిక్, ఇమ్రాన్, పెంబర్ల మల్లేశం, స్రవంతి, రజని, సనా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## బాలల గ్రామ సభ నిర్వహించిన విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చందావత్ రమేష్ బాబు.

అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:-



రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు ఇల్లందు మండలంలోని విజయలక్ష్మి నగర్ సర్పంచ్ చందవత్ రమేష్ బాబు మంగళవారం గ్రామ బాలల సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చాందావత్ రమేష్ బాబు మాట్లాడుతు ప్రభుత్వ సూచన మేరకు ఈగ్రామసభ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని పిల్లలతో మమేకం కావడం ఆనందంగా ఉందని అన్నారు. బాలలుగా ఉన్న ప్రతి ఒక్కరు విద్యార్థి గా ఉండాల్సిన అవసరం ఉందని, ప్రతి విద్యార్థి చదువుకోవడం వారి ప్రాథమిక హక్కు అని ఆలా అందరు తప్పనిసరిగా చదుకోవాలని, అలాగే చదువుతోపాటు ఆటల పై కూడా ఆసక్తి చూపాలని ఆటలు మానసిక వికాసానికి మంచి స్నేహభావంతో పాటు భవిష్యత్తుకు మార్గం కూడా అందిస్తాయని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థి చదువు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు వేల కోట్ల బడ్జెట్ ను కేటాయిస్తున్నాయి అని వాటిని సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు, అలాగే రక్తం హీనతతో బాధపడుతున్న పిల్లలకు ప్రభుత్వం పోషక ఆహారాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్నారని, ఇంకా ఆలా ఎవరైనా ఉంటే అంగన్వాడీ టీచర్స్ గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ సందీప్ , ఉప సర్పంచ్ రేణుక , వార్డు సభ్యులు హరిసింగ్ , సదా, సాజన్య, కళావతి, అంగన్వాడీ టీచర్స్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థిక లబ్ది పొందాలి

### -జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూలై 28:

రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వరి సాగు కష్టతరమైన నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థికంగా లబ్ది పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రాయితీ విత్తనాలు, ఎరువుల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, సాగులో ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా పథకం వర్తిస్తుందని, రైతులు ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి ఆర్థికంగా లబ్ధి పొందాలని తెలిపారు. వరి సాగు మినహా పంట రకాన్ని ఎంచుకోవాలని, తక్కువ నీటి అవసరం గల పంటలను సాగు చేసి లబ్ధి పొందాలని తెలిపారు. ఈ క్రమంలో రైతులకు రాయితీ విత్తనాలు, ఎరువులు అందించడం జరుగుతుందని, రైతులు తమ సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు, విత్తనాలు పొందాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వంటశాలను పరిశీలించి ఆహారం తయారీ సమయంలో వంట సిబ్బంది శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తాండూర్ మండలం ద్వారకాపురం గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహశీల్దార్ జ్యోత్స్న, ల్యాండ్ సర్వే ఎడి శ్రీనివాస్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, భూముల సర్వే, రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు



తర్వాత మార్పులు కష్టతరమని, భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తు భూ లావాదేవీలకు సంబంధించి మ్యాపు లో మార్పులు తప్పనిసరిగా నవీకరించడం జరుగుతుందని, గ్రామంలో దాదాపు 90 శాతం భూములకు శాశ్వత పరిష్కారం జరిగిందని, మిగిలిన భూమి న్యాయస్థానంలో కొనసాగుతున్న వివాదాల తీర్పు అనంతరం పరిష్కారం అవుతుందని తెలిపారు. రీ సర్వే అనంతరం అసలైన అర్హుల పేరిట భూ రికార్డులు ఉంటాయని, నక్షా పకడ్బందీగా రూపొందించడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం తాండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్, మండల ప్రత్యేక అధికారి అంజయ్య, తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్, వ్యవసాయ అధికారి సుష్మ లతో కలిసి రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. రైతులు ప్రభుత్వ సూచనల ప్రకారం పంట సాగు చేయాలని, ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలు, ఎరువులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్ గ్రామంలో జలశ్రీ అవగాహన కార్యక్రమం:

### - నీటి సంరక్షణపై గ్రామసభ :

నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై 28) అక్షర కలం :

నారాయణపేట జిల్లా మరికల్ మండలంలోని మంగళవారం గ్రామ సర్పంచ్ గూబ చెన్నయ్య, ఉపసర్పంచ్ ఖాజ, గ్రామ కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో జలశ్రీ కార్యక్రమాన్ని గ్రామసభ ద్వారా ప్రారంభించి, నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని. రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రవ్యాప్తంగా జలసిరి/జలశ్రీ తరహా నీటి సంరక్షణ కార్యక్రమాలను అమలు చేస్తోంది. ఇందులో ఇంటికో ఇంకుడు గుంత, ఊరుకో ఊటకుంట, పంటకు పంటకుంట నిర్మాణాలకు ప్రాధాన్యం ఇవ్వాలి అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి వద్ద వర్షపు నీటిని భూమిలోకి ఇంకించేలా ఇంకుడు గుంతలు తవ్వించడం, గ్రామంలో అవసరమైన చోట ఊటకుంటలు ఏర్పాటు చేయడం, సాగు భూములకు పంటకుంటలు నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.





ఇది భూగర్భ జలాలను పెంచడంతో పాటు గ్రామంలో నీటి నిల్వ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందని అధికారులు భావిస్తున్నారు. జలశ్రీ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అధికారులు చెబుతున్నారు. అనంతరం గ్రామపంచాయతీ షాపులు మొత్తం 23 షాపులు ఉండంగా ఎందరు పాడిన వారిలో 10 షాపులకు అగ్రిమెంట్ అయినట్లు మిగతా 13 షాపులకు అగ్రిమెంట్ కాలేదని ఈ అగ్రిమెంట్ కానీ షాపులకు తేదీ 31 జులై సాయంత్రం 5 గంటల వరకు చివరి అవకాశంగా అగ్రిమెంట్ చేసుకుంటే అట్టి షాపు వారికి చెందుతుందని లేని పక్షాన ఆగస్టు 4వ తేదీ అట్టి షాపులకు రీ టెండర్ వేయడం జరుగుతుందని గ్రామసభ ప్రజ సమక్షంలో ప్రకటించారు. అదేవిధంగా మహిళా సమైక్య సిసి హనుమంతు మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా మరికల్ మండల కేంద్రంలో సుమారుగా మూడు కోట్ల వరకు రుణాలు అందజేయడం జరిగిందని, ఇంకా రెండు కోట్ల రూపాయలు రుణాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని గ్రామ సంఘాలు సంఘాల వారీగా సభను నిర్వహించుకొని అర్హులైన సంఘాలు అప్లికేషన్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

## ముడుమాల్ నిలువురాళ్ల ఎకో టూరిజం పార్క్, పనులకు మంత్రి వాకిటి శ్రీహరి శంకుస్థాపన:

నారాయణపేట జిల్లా ప్రతినిధి, (జులై, 28), అక్షర కలం:

చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని స్పష్టం చేశారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ముడుమాల్ గ్రామంలో ఉన్న చారిత్రక నిలువురాళ్ల ఎకో టూరిజం పార్కు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... చారిత్రక, సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. నిలువురాళ్ల పార్కును మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్ది, సందర్శకులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయితే ముడుమాల్ నిలువురాళ్ల పార్కుకు మరింత గుర్తింపు లభించడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరిగి స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని మంత్రి పేర్కొన్నారు ఈ సందర్భంగా దక్కన్ హెరిటేజ్ అకాడమీ ట్రస్ట్ చైర్మన్ వేద కుమార్ మాట్లాడుతూ...ముడుమల్ నిలువు రాళ్లకు యునెస్కో గుర్తింపు కోసం ప్రపంచ వారసత్వ తాత్కాలిక జాబితాలో చోటు దక్కడం తెలంగాణకు గర్వకారణం అని, యూనెస్కో శాశ్వత గుర్తింపు



కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. నిలువురాళ్ల ప్రాంతాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది వరకు ఇక్కడ ఉన్న కలెక్టర్లు నిలువు రాళ్ళ పరిరక్షణ కోసం అవసరమైన చర్యలు చేపట్టారని గుర్తు చేశారు. యునెస్కో శాశ్వత గుర్తింపు కొరకు కొన్ని సూచనలు ఇచ్చారని వాటిని పాటించి గుర్తింపు పొందేలా కృషి చేయాలన్నారు. ఇదివరకే మంత్రి వాకిటి శ్రీహరి గారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని, ఇందుకు తగిన వసతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని 400 పాఠశాలల హెడ్మాస్టర్లకు శిక్షణ ఇచ్చి దాదాపు 60 వేల మంది విద్యార్థులు మూడుమాల్ నిలువు రాళ్ళను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే 20 మంది టూరిస్ట్ గైడ్లను ఏర్పాటు చేసి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఇందుకు తగిన మ్యాప్ తయారు చేయాలన్నారు. ప్రజలు భాగస్వాములై ఇక్కడి విశిష్టతను ప్రపంచానికి తెలియజేసేలా అవగాహన కల్పించుకోవాలన్నారు. శాస్త్ర విజ్ఞానం రాకముందే 3 వేల సంవత్సరాల క్రితం నిలువురాళ్ల రూపంలో నక్షత్ర మండలాన్ని ఆనాడే రూపొందించారని తెలిపారు. మనకు వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో విశిష్టతను చాటేలా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డెక్కన్ హెరిటేజ్ అకాడమీ చైర్మన్ వేదకుమార్ మణికొండ, అసిస్టెంట్ డైరెక్టర్ నాగలక్ష్మి, సర్పంచ్ బాలరాజు, నర్సప్ప, తమ్మప్ప, వెంకటేశ్,అధికారులు రషీద్, వెంకటేశ్ శెట్టి, తహసీల్దార్,ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సహకార సంఘాల్లో అక్రమ లావాదేవీలు:

**-అఖిలపక్ష నాయకులు కలెక్టర్‌కి ఫిర్యాదు :**

(అక్షర కలం, నారాయణపేట జిల్లా ప్రతినిధి, జులై,28)

నారాయణపేటలోని చేనేత సహకార సంఘాల్లో కొంతమంది కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరుగుతున్నట్లు ఆరోపిస్తూ అఖిలపక్ష పార్టీ నేతలు జిల్లా కలెక్టర్ శ్రీమతి సిహెచ్ ప్రియాంకకు ఫిర్యాదు చేశారు. వారు చేనేత కార్మికుల సమస్యలు తీర్చాలని, సొసైటీలకు సంబంధించి ప్రత్యేక విచారణ చేయాలని కోరారు. ఫిర్యాదులో పాల్గొన్న నాయకులు: బండమీది బలరాం (సీపీఎం), కెన్చే నారాయణ (సిపిఐ ఎంఎల్), అశోక్ (బీఎస్పీ), తహేర్ (ఎంఐఎం), రాఘవరావు చౌదరి (తెలుగుదేశం) మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. పెట్టిన ముఖ్య విషయాలు (సాధారణ భాషలో) ప్రాథమికంగా 2009 నుంచి 2024 వరకూ సొసైటీ రికార్డుల ప్రకారం సుమారు 51 కోట్లు లావాదేవీలు జరిగాయన్న అనుమానం ఉందని చెప్పారు. సొసైటీలు తమ కార్మికుల తయారు చేసిన వస్తువులను స్వయంగా అమ్మకానికి తీసుకోవడం లేదు. బదులుగా పూణే, మహారాష్ట్రలో తయారైన తక్కువ ధరకే వస్తువులను తీసుకెళ్లి, వాటిని రాష్ట్ర జౌళి శాఖకు (కోసరు సంస్థలకు) అమ్మి భారీగా నగదు పొందుతున్నారని ఆరోపించారు. ముడిసరుకు ధరలు పెరగడం వల్ల, చీరలకు తగిన ధర రాకపోవడం వలన కార్మికులు అప్పులు పడుతున్నారు. కొందరు వలస వెళ్లిపోతున్నారు, మరికొందరు ఆత్మహత్యలకు దారితీసే పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. పిడిఎఫ్ (పిఎఫ్), పొదుపు ఖాతాలు, ఐదు లక్షల బీమా వంటి సంక్షేమ పథకాల అమలులో సొసైటీలు మాత్రం మహిళా లేదా కార్మికులకోసం ఖచ్చితంగా ప్రయోజనం దాఖలుచేయలేదని ఆరోపించారు. చాలా విషయాలు సొసైటీ అధియక్షుల గృహ సహాయంపై మాత్రమే ఆధారపడి ఉన్నట్టు ఉందని పేర్కొన్నారు. గాంధీనగర్ కాలనీలో 100 మంది కార్మికులకు సొసైటీ ద్వారా ఇళ్లు చేయించి ఇవ్వడం జరిగింది. అయితే కార్మికులు అన్ని ఖర్చుల్ని ఇచ్చినా కూడా ఇప్పటివరకు ఇంటి యజమాన్యపత్రాలు (పట్టాలు) ఇవ్వలేదని వారు తెలిపారు. జిల్లాలో మొత్తం 29 చేనేత సహకార సొసైటీలు ఉన్నాయని, వాటిలో 14 సొసైటీల్లో అసలు కార్మికులు లేకపోవడం వల్ల వాటిని తగ్గింపు లేదా డార్మిటరీలుగా ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణలో కూడా సరైన ప్రతినిధులు లేకుండా ఒకరే వద్దు అనే అధికారులు మేనేజ్ చేస్తోందని అభ్యంతరం వ్యక్తం చేశారు. కొన్ని




సొసైటీలు తమ ఆస్తులను ఇతరులకు మార్చిపెట్టుతున్నట్టు ఉన్నందున ఆస్తులను కాపాడాలని కోరారు. నేతల డిమాండ్లు చేనేత సహకార సొసైటీ లావాదేవీలు, ఆస్తుల నడుమ జరిగిన అక్రమాలపై ప్రత్యేక విచారణ చేయాలి. కార్మికుల సమస్యలు (పొదుపు, భీమా, పిఎఫ్, ఉత్పత్తులకు సరైన ధర) తీర్చేలా ప్రభుత్వం, సొసైటీ పాలకుల చేత తప్పకుండా చర్యలు తీసుకోవాలి. గాంధీనగర్‌లోని ఇళ్ల యాజమాన్య హక్కుల విషయాన్ని వెంటనే పరిష్కరించాలి. ప్రాంత నాయకులు మరియు ఇతరులు ఈ ఫిర్యాదు కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్‌ను వెళ్లగా వారు వివరాలపై చర్య తీసుకోవాలని కోరారు. కలెక్టర్ తరఫున విచారణ లేదా చర్యలు ప్రారంభించినట్లైతే స్థానిక ప్రజలకు సమాచారం ఇవ్వబడటం జరుగుతుందని నాయకులు చెప్పారు.

# శస్త్రచికిత్స అవసరం లేకుండానే ఊపిరితిత్తుల వ్యాధులకు పరిష్కారం

**-అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీతో కోత లేకుండానే చికిత్స**

**-యశోదా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి**

అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:

ఖమ్మం:ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసనాళాల అవరోధం, ఊపిరితిత్తుల్లో నీరు చేరడం, దీర్ఘకాలిక దగ్గు, రక్తంతో దగ్గు, తీవ్రమైన శ్వాసకోశ వ్యాధులు వంటి సమస్యల నిర్ధారణ, చికిత్స కోసం గతంలో చాలాసార్లు పెద్ద శస్త్రచికిత్సలు అవసరమయ్యేవని, ఇప్పుడు ఆధునిక వైద్య సాంకేతికత అభివృద్ధితో ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా శరీరాన్ని పెద్దగా కోయకుండా, అత్యల్ప గాట్లతోనే అనేక క్లిష్టమైన ఊపిరితిత్తుల వ్యాధులను గుర్తించి సమర్థవంతంగా చికిత్స చేయడం సాధ్యమవుతోందని హైదరాబాద్ మలక్‌పేట్ యశోదా ఆసుపత్రి వైద్యులు, ఎం.డి(రెస్పిరేటరీ మెడిసిన్), డి.ఎం(పల్మనరీ, క్రిటికల్ కేర్ స్లీప్ మెడిసిన్) డాక్టర్ ప్రణయ్ సాయి చంద్రగిరి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మలక్‌పేట్‌లోని యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అత్యాధునిక ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఊపిరితిత్తుల క్యాన్సర్, శ్వాసనాళాల ఇరుకుదనం, పునరావృతమయ్యే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, ఫ్లూరల్ ఎఫ్యూషన్, ఎంపిసీమా వంటి క్లిష్టమైన శ్వాసకోశ వ్యాధులకు అత్యల్ప జోక్యంతో, తక్కువ నొప్పితో, వేగవంతమైన కోలుకునే విధంగా ఆధునిక చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.

**-ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ అంటే...**

ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ అనేది శ్వాసకోశ వైద్యశాస్త్రంలో అత్యాధునిక సూపర్ స్పెషాలిటీ. ఇందులో ప్రత్యేక బ్రాంకోస్కోపీలు, అల్ట్రాసౌండ్ ఆధారిత సాంకేతికతలు, చిన్న రంధ్రాల ద్వారా చేసే చికిత్సా విధానాలను ఉపయోగించి ఊపిరితిత్తులు, శ్వాసనాళాలు, ఛాతీ లోపలి భాగంలోని అనేక క్లిష్టమైన వ్యాధులను నిర్ధారించి చికిత్స అందిస్తారు. సాంప్రదాయ శస్త్రచికిత్సలతో పోలిస్తే ఇవి అత్యల్ప జోక్యంతో పూర్తవుతాయి. ఫలితంగా రోగికి నొప్పి తక్కువగా ఉండటంతో పాటు త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని డాక్టర్ ప్రణయ్ సాయి తెలిపారు.

**-అందుబాటులో ఉన్న అత్యాధునిక సేవలు :**

యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్ (ఉఆఖి) ద్వారా ఊపిరితిత్తుల క్యాన్సర్ నిర్ధారణ, స్టేజింగ్, అడ్వాన్స్డ్ ఫ్లెక్సిబుల్, రిజిడ్ బ్రాంకోస్కోపీ, శ్వాసనాళాల్లో ఏర్పడిన కణితులు, అవరోధాల తొలగింపు, ఎయిర్వే స్టెంటింగ్, క్రయోథెరపీ, ఎలక్ట్రోకాటరీ ద్వారా శ్వాసనాళాల చికిత్స, ఊపిరితిత్తుల చుట్టూ పేరుకునే ద్రవం తొలగింపు (ఫ్లూరల్ ఇంటర్వెన్షన్స్), మెడికల్ థొరాకోస్కోపీ, ఎంపిసీమా రోగులకు బ్రాంకోస్కోపిక్ లంగ్ వాల్యూమ్ రిడక్షన్, ఇమేజ్ గైడెడ్ బయాప్సీలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**-రోగులకు కలిగే ప్రయోజనాలు :**

ఈ ఆధునిక చికిత్సా విధానాల ద్వారా రోగులకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయన్నారు. పెద్ద శస్త్రచికిత్స అవసరం తగ్గుతుంది, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించే అవకాశం, నొప్పి తక్కువ, సంక్లిష్టతలు తగ్గుతాయి, ఆసుపత్రిలో ఉండే రోజులు తగ్గుతాయి, శ్వాసనాళాల అవరోధం, ఊపిరితిత్తుల్లో నీరు వంటి సమస్యలకు తక్షణ ఉపశమనం కలుగుతుంది. పెద్ద శస్త్రచికిత్స చేయించుకోలేని వృద్ధులు, ఇతర అనారోగ్య సమస్యలున్న రోగులకు కూడా సమర్థవంతమైన చికిత్స అందించవచ్చని తెలిపారు.

**-విప్లవాత్మక మార్పులకు నాంది...**

'ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ శ్వాసకోశ వైద్యంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలికింది. గతంలో పెద్ద శస్త్రచికిత్స అవసరమైన అనేక ఊపిరితిత్తుల వ్యాధులను ఇప్పుడు అత్యాధునిక మినిమల్లీ ఇన్వేసివ్ విధానాలతో సురక్షితంగా నిర్ధారించి చికిత్స చేయగలుగుతున్నామన్నారు. ముఖ్యంగా ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, అడ్వాన్స్డ్ బ్రాంకోస్కోపీ, మెడికల్ థొరాకోస్కోపీ, ఎయిర్వే ఇంటర్వెన్షన్స్, ఇమేజ్ గైడెడ్ విధానాల ద్వారా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి, రోగికి తక్కువ నొప్పితో, తక్కువ రోజుల్లో కోలుకునేలా సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యమవుతోందన్నారు. దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తంతో దగ్గు




వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే పరీక్షలు చేయించుకోవడం వల్ల ప్రాణాంతక వ్యాధులను కూడా సకాలంలో గుర్తించి విజయవంతంగా చికిత్స చేయవచ్చని తెలిపారు. ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా చికిత్స :ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ ద్వారా క్రింది సమస్యలకు సమర్థవంతమైన చికిత్స అందించవచ్చు. ఊపిరితిత్తుల క్యాన్సర్, దీర్ఘకాలిక దగ్గు, శ్వాసనాళాల అవరోధం, పదేపదే వచ్చే ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు, ఊపిరితిత్తుల చుట్టూ నీరు చేరడం, ఛాతీలో లింఫ్ గ్రంథుల వాపు, తీవ్రమైన ఎంపిసీమా, ఇతర క్లిష్టమైన శ్వాసకోశ వ్యాధులకు చికిత్స అందుతుందన్నారు. దీర్ఘకాలిక దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, రక్తంతో దగ్గు, పదేపదే ఛాతీ ఇన్ఫెక్షన్లు, ఊపిరితిత్తుల్లో అనుమానాస్పద మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే నిపుణులను సంప్రదిస్తే అనేక ప్రాణాంతక వ్యాధులను సకాలంలో గుర్తించి సమర్థవంతంగా చికిత్స చేయవచ్చని మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం తెలిపింది. యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె. శ్రీనివాసరెడ్డి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర మాట్లాడుతూ, అత్యాధునిక బ్రాంకోస్కోపీ సూట్లు, ఎండోబ్రాంకియల్ అల్ట్రాసౌండ్, మెడికల్ థొరాకోస్కోపీ, ఆధునిక ఇమేజింగ్ సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ నిపుణులతో క్లిష్టమైన ఊపిరితిత్తుల వ్యాధులకు కూడా ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. అత్యాధునిక సాంకేతికత, శాస్త్రీయ చికిత్సా విధానాలు, బహుళ విభాగాల నిపుణుల సమన్వయంతో రోగులకు సురక్షితమైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం యశోదా ఆసుపత్రుల లక్ష్యమని వారు పేర్కొన్నారు.

# సోషల్ సర్వీసులో దండుసారయ్యకు నంది అవార్డుతో సహా మూడు అవార్డులు.

అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి :-

ఇల్లందు పట్టణ పరిధిలోని 13వ వార్డుకు చెందిన వార్డు కౌన్సిలర్ దండు సారయ్య చేసిన (సారిక ) చేస్తున్న సమాజ సేవను గుర్తించి రాష్ట్రస్థాయి నంది అవార్డును జనరల్లోరెండు మొత్తం 3 అవార్డులను పొందారు. రాష్ట్రంలోని అన్ని కులాలలోనుండి ప్రజాసేవ చేస్తున్న వారిని "లెజెండరీ సోషల్ సర్వీస్ కల్చరల్ ఆర్గనైజేషన్ " వారు ఎంపిక చేశారు. ఈ ఎంపికలో ఇల్లందుకు చెందిన 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య సారిక నంది అవార్డుతో సహా మూడు లెజెంట్రీ అవార్డులను పొందారు. ఈ అవార్డులను సోషల్ సర్వీస్ కల్చరల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకుల చేతుల మీదుగా మాజీ మంత్రివర్యులు ఎంపీ ఈటల రాజేందర్,మాజీ మంత్రివర్యులు మధుసూదనాచారి, ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి, నవీన్ యాదవ్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్, గణేష్ చారి సమక్షంలో ఆయన అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా దండు సారయ్య మాట్లాడుతూ ఈ అవార్డుల వేడుకలో రాష్ట్రస్థాయి మంత్రులు మేధావుల సమక్షంలో రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస గౌడ్



చేతుల మీదుగా ఈ వార్డును అందుకోవడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు. సమ్మక్క సారక్క ఆశీస్సులతో తనకు చేతనైన వరకు సమాజ సేవ చేస్తానని, అనాధలకు అభాగ్యులకు ఆపన్న హస్తము అందిస్తానని, అన్నార్తులకు అండగా ఉండేందుకు కృషి చేస్తానని దండు సారయ్య తెలిపారు. 13వ వార్డుకు చెందిన ప్రజల తోడ్పాటుతో వారి ఆదరాభిమానాలతో ప్రజలకు సేవ చేయడంతో పాటు సామాజిక బాధ్యతగా తన వంతు కృషితొ ముందుకు వెళ్తానని ఈ సందర్భంగా దండు సారయ్య తెలిపారు. రాష్ట్రస్థాయి లెజెంట్రీ అవార్డును పొందిన వార్డు కౌన్సిలర్ దండు సారయ్యకు ఇల్లందు పట్టణ పలువురు ప్రజలు స్నేహితులు మేధావులు బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి

అక్షర కలం, సిద్ధిపేట జిల్లా ప్రతినిధి,



జూలై 28 : ఉపాధ్యాయుల వృత్తి ధర్మం పాటిస్తూ, విద్యార్థుల అభివృద్ధి కోసం నైతిక విలువలు, బాధ్యతలు మరియు వృత్తిపరమైన ప్రమాణాలను పాటించాలని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి ఉపాధ్యాయుల పని తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ రిజిస్టర్ లో సంతకం చేయకుండా మధ్యాహ్న సమయంలో పలువురు ఉపాధ్యాయులు ఇంటికి వెళ్ళడం ఏంటని అసహనం వ్యక్తం చేశారు. రోజు ఇలాగే చేస్తున్నారా అంటూ ప్రిన్సిపల్ తో ఆరా తీశారు. టీచర్ డైరీ తనికి చేస్తూ టీచర్ డైరీ రాయకుండా టీచర్ డ్యూటీ చేస్తున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీచర్ లను చూస్తుంటే విద్యార్థులకు పాఠాలు సక్రమంగా బోధిస్తున్నారా అని తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులతో ఆరా తీశారు. ప్రిన్సిపల్ కు ఉపాధ్యాయులు, మిగతా సిబ్బంది వినకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా ఉందని డిఈఓ రమేష్ కి ఫోన్ చేసి పాఠశాలపై, ఉపాధ్యాయులు పనితీరు, విద్యార్థులకు బోధించే పాఠ్యాంశాల గూర్చి విచారణ జరపాలని ఆదేశించారు. డిఈఓ సూచన మేరకు పాఠశాలకు విచ్చేసిన సెక్టోరియల్ అధికారి రామస్వామితో విద్యా సంవత్సరం నుండి పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యాంశ బోధనా, ఉపాధ్యాయులు పని తీరు, టీచర్ డైరీ, లెస్సన్ ప్లాన్ ప్రతిదీ ఇంకో ఇద్దరు అధికారులను పిలుచుకుని పూర్తి విచారణ జరిపి సాయంత్రం లోగా తన వద్దకు తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధ్యాయులు తమ వృత్తి విలువలు, వృత్తి ధర్మాన్ని కాపాడాలని, ఉపాధ్యాయుల విధుల్లో అశ్రద్ధ అంటే, విద్యార్థుల విద్య, భద్రత, పాఠశాల నిర్వహణ లేదా తమ అధికారిక బాధ్యతలను నిర్లక్ష్యం చేయడం అని సమయపాలన పాటించి, క్రమం తప్పకుండా పాఠాలు బోధించాలన్నారు. పాఠాలను నాణ్యంగా బోధించి, విద్యార్థుల్లో జ్ఞానం, నైపుణ్యాలు మరియు మంచి విలువలను పెంపొందించాలని విద్యార్థులకు ఆదర్శప్రాయమైన ప్రవర్తనను చూపాలన్నారు. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ప్రోత్సాహం ఇవ్వాలని తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యంతో సమన్వయంగా పనిచేయాలని సూచించారు. నిరంతరం కొత్త బోధనా పద్ధతులు నేర్చుకుంటూ తన వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు.

# వీణవంకలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ..

వీణవంక, జులై28 ( అక్షర కలం ):



వీణవంక మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ గారి దూరదృష్టితో ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు వేలాది పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసాగా నిలిచాయని అన్నారు. ఈ పథకాల ద్వారా నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన సహాయం అందిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని ఆయన విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను సకాలంలో అందజేయడంతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, వీణవంక జమ్మికుంట రైతుల ప్రయోజనాల కోసం పెండింగ్‌లో ఉన్న కాల్వల ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలని, అలాగే కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని పంపుల ద్వారా ఎత్తిపోసి హుజూరాబాద్ నియోజకవర్గ రైతులకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు. రైతులు, మహిళలు, పేద కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన బాధ్యత కావాలని, ఎన్నికల హామీలను వెంటనే నెరవేర్చాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి గారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపల్లిలో సీసీ కెమెరాలు ప్రారంభం



వీణవంక, జులై28 ( అక్షర కలం ) :

వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఏసిపి మాధవి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎసిపి మాధవి, రూరల్ సీఐ పులి వెంకట్,ఎస్సై ఆవుల తిరుపతి మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రాధాన్యత చాలా గొప్పదని అన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అని గుర్తు చేశారు. సీసీ కెమెరాల వల్ల కలిగే లాభాలను వారి అనుభవ పూర్వకంగా జరిగిన కొన్ని సంఘటనలను గ్రామస్తులతో పంచుకొని వాటి ప్రాధాన్యతను వివరించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించి గ్రామస్తులను ఏకం చేసి సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషిచేసిన హెడ్ కానిస్టేబుల్ మోహన్ రెడ్డిని అభినందించి శాలువాతో సత్కరించారు. గ్రామస్తులు ఇసుక లారీలపై పట్టాలు కట్టే కూలీలు తమ సొంత డబ్బులను వెచ్చించి మూడు రోజుల కూలీ డబ్బులను పోగుచేసి సీసీ కెమెరాలు పెట్టించడం పట్ల ఏసిపి వారిని అభినందించారు. గ్రామంలో మాదకద్రవ్యాలు విక్రయించిన, కొన్నా వారిని ఉపేక్షించేది లేదని వారి వివరాలు పోలీసులకు తెలిపిన వారికి ఐదువేలు పారితోషకం ఇస్తామని చెప్పడం పట్ల గ్రామస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలిపాక రజిత శ్రీనివాస్, సీఐ పులి వెంకట్, ఎస్సై ఆవుల తిరుపతి, ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు కర్రె నాని, నరేష్,రమేష్, కుమార్, బాలస్వామి, సందీప్, కృష్ణ, రవి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అక్షరకలం తెలుగు దినపత్రిక

## ఎత్తిపోతల పథకం కింద చర్ల మండలం వద్దిపేట చెక్ డాం నిర్మాణం చేపట్టాలని.

**- ఎమ్మెల్యే తెల్లం.వెంకట్రావు,కి వినతి పత్రం.**



అక్షర కలం / భద్రాచలం

ఎమ్మెల్యేతెల్లం. వెంకటరావు, అధికారంలో కివచ్చేముందు చర్లమండలంలో గిరిజన ఆదివాసీలు సాగు చేసుకునే 25వేల ఎకరాల పంట భూములకు వద్దిపేట చెక్ డ్యాం ద్వారాఎత్తిపోతల పథకం కింద నీళ్లుఅందిస్తాన నిహామీఇచ్చారు కానీనిల బెట్టుకోలేక పోయారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకొచ్చి వద్దిపేట చెక్ డ్యాంనిర్మిం చిగిరిజనఆది వాసిరైతులకునీళ్లుఅందించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీపార్టీ భద్రాచలండివిజన్. కార్యదర్శికామ్రేడ్. ముసలి. సతీష్, అన్నారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యావత్ ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నకు రెండు పంట లుపండి ంచుకోవడాని కినీళ్లుఅందిం చకపోవడంలో పాలకులు అధికారులువిఫలమయ్యారనిదశాబ్దాలుగడిచిపోతున్నపాలకులుచెక్. డ్యాంనిర్మా ణం పట్టించు కోకపోవడం ఇది చాలా దుర్మార్గం అయిన పరిస్థితిని ఆయన అన్నారు చర్ల మండలంలోఉన్నరైతులకురెండుపంటలకునీళ్లుఅందించే విదంగా పాలకులు ఎత్తిపోతల పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని నిధులు తీసుకొచ్చి చెక్ డ్యాం పనులు మొదలు పెట్టాలని ఆయన అన్నారుతక్షణమేఎత్తిపోతలపథకం కింద చర్ల మండలంలో సాగులో ఉన్న 25వేల ఎకరాలకి ఎత్తిపోతల పథకంకిందసాగునీరుఅందించాలని అధికారంలోకి రాకముందు ఎమ్మెల్యేతెల్లం. వెంకట్రావు,మొట్టమొదట ఇచ్చిన హామీ చెక్ డ్యాం ఎత్తిపోతల పథకం ద్వారా నీళ్ళు అందిస్తానని చెప్పిన మాటను నెరవేర్చుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం లేనియెడల చర్ల మండలం లో ఉన్న రైతులందరినీ ఐక్యం చేసుకొని ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నాం కార్యక్రమంలో న్యూ డెమోక్రసీ నాయకులు ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## సరైన విద్యా అర్హత లేని వారి తో విద్యార్థులకు పాఠాలు చెప్పిస్తున్న.

**-ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలి,**

అక్షర కలం / భద్రాచలం



అఖిలభారత విద్యార్థిసమైక్య ఏఐఎస్ఎఫ్, భద్రాచలపట్టణ ముఖ్యకార్యకర్తల సమావేశంస్థానికసిపి ఐకార్యాలయం నందు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ర మాన్నిఉద్దేశిం చిభద్రాచలం పట్టణఏఐ ఎస్ఎఫ్. బాధ్యు లుకం భంపాటి. శ్రీను, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగాపా ఠశాలలుకళాశాల లుప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా గాని ప్రైవేట్ పాఠశాలలలో అధిక ఫీజుల పేరుతో నిలువు దోపిడీ చేస్తూ పేద ప్రజలను ఇబ్బంది పెడుతూ ఎవరి దోపిడీ వారిదే అన్నట్టు వ్యవహరిస్తూ ఆ ప్రైవేట్ పాఠశాలల దోపిడీకిఎవరు అడ్డు రారు మా ఇష్టం అనేసి ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నటువంటి ప్రైవేట్. పాఠశాలల పైమండలవిద్యాశాఖఅధి కారులుచర్యలుతీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలుఇష్టాను సారంగవ్యవహార శైలిని మార్చుకొని ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం పాఠశాలలు ఫీజులుతీసుకోవాలనికోరుతున్నాము మండల విద్యాశాఖ అధికారి లు త్వరితగతిన స్పందించిఅధికఫీజులు వసూలుచేస్తున్నప్రైవేటుపాఠశాలలు మరియుఅర్హతలేనివారితోవిద్యార్థులకు పాఠాలు చెబుతున్న ప్రైవేటు పాఠశాలలపైతక్షణమేచర్యలుతీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ఏఐఎస్ఎఫ్. భద్రాచల పట్టణ సమితిఆధ్వర్యంలో పెద్దఎత్తునపోరాటాలునిర్వహిస్తామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో ఏఎస్ఎఫ్. భద్రాచల పట్టణ సమితి ఈ కార్యక్రమంలో కళ్లెం. తేజస్ రెడ్డి, మడకం. అశోక్, ధారావత్. కరుణాకర్, కాసరపు. రవి,మనోజ్,జగదీష్, తదితరులు పాల్గొన్నారు

## సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని పరామర్శించిన ఇల్లందు మాజీ శాసనసభ్యులు**

**-బానోత్ హరిప్రియ నాయక్**

అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి:-



గుండె సంబంధిత సమస్యతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని ఇల్లందు మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ ఇంఛార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ పరామర్శించారు. అనంతరం పెద్దిసుదర్శన్ రెడ్డి సతీమణి పెద్దిస్వప్న రెడ్డి ని ఓదార్చి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మాజీ మంత్రివర్యులు సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీడమహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, మహబూబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ ఆంగోత్ బిందు తదితరులు ఉన్నారు.

# ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో కామెర్లపై అవగాహన పెంపొందించాలి

**-జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు**

అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో :

ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా మంగళవారం (28-07-2026) ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ గారు మాట్లాడుతూ హెపటైటిస్ అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే వైరల్ వ్యాధి అని, హెపటైటిస్--ఎ, బి, సి, డి, ఇ రకాల వైరస్‌ల వల్ల ఈ వ్యాధి సోకుతుందని, ముఖ్యంగా హెపటైటిస్--బి వ్యాధిని టీకా ద్వారా పూర్తిగా నివారించే అవకాశం ఉందని, ప్రతి శిశువుకు పుట్టిన వెంటనే హెపటైటిస్--బి జనన మోతాదు టీకా, అనంతరం జాతీయ టీకాల కార్యక్రమం ప్రకారం అన్ని మోతాదులు తప్పనిసరిగా వేయించాలని సూచించారు. అదేవిధంగా పరీక్షించిన సురక్షిత రక్తాన్ని మాత్రమే వినియోగించడం, ఒకసారి మాత్రమే ఉపయోగించే సూదులు, సిరంజిలను ఉపయోగించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, పరిశుభ్రమైన ఆహారం, సురక్షిత తాగునీటిని వినియోగించడం ద్వారా హెపటైటిస్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. హెపటైటిస్ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని, సకాలంలో చికిత్స పొందితే కాలేయం దెబ్బతినకుండా కాపాడుకోవచ్చని ప్రజలకు సూచించారు. హెపటైటిస్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని, అపోహలను వీడి సరైన జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం డా. డి. రామారావు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని మహిళా బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తల శిక్షణ(ఏ ఎన్ ఎం ట్రైనింగ్ స్కూల్) పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. అలాగే కేంద్ర ఔషధ నిల్వ కేంద్రం మరియు సార్వత్రిక రోగనిరోధక టీకాల విభాగాన్ని తనిఖీ చేసి, మరమ్మతు పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



ఈ కార్యక్రమంలో సమగ్ర వ్యాధుల పర్యవేక్షణ కార్యక్రమ అధికారి డా. మోతియా, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్య సూపరింటెండెంట్ డా. నరేందర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. కిరణ్, నోడల్ అధికారి డా. సమతారాణి, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డా. నాగేంద్ర ప్రసాద్, జిల్లా వ్యాక్సిన్ మరియు లాజిస్టిక్స్ మేనేజర్ శ్రీ రమణ, జిల్లా కార్యక్రమ అధికారి శ్రీమతి దుర్గ, డా. ఎల్. రాంబాబు, నర్సింగ్ అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మణుగూరు ఓసి టు డిప్ సైడ్ బ్లాక్ ను సింగరేణి కేటాయించాలి

**-లేకుండా ఆందోళన ఉధృతం చేస్తాం**

**-సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా**

అక్షర కలం/ భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:

సిపిఐ పినపాక నియోజకవర్గం స్థాయి సమావేశం మంగళవారం మణుగూరు సిపిఐ పార్టీ కార్యాలయంలో జంగం మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా హాజరై మాట్లాడుతూ..1979లో మణుగూరులో సింగరేణి ప్రారంభమై అంచలంచలుగా ఈ ప్రాంత అభివృద్ధికి సింగరేణి ఎంతో దోహదం చేసిందని, వేలాది మంది సింగరేణి కార్మికులు ఈ ప్రాంతంలో పనిచేసినప్పుడు మణుగూరు కళకళలాడిందని, సింగరేణి అభివృద్ధి కొరకు ఈ ప్రాంత ప్రజలకు కూడా తమ భూములు, ఇండ్లు త్యాగం చేసి సింగరేణి అభివృద్ధికి పాటు పడ్డారని,నేడు సింగరేణి లో ఉన్నటువంటి బొగ్గు బ్లాక్లను ప్రైవేట్ పరం చేయాలని చూస్తుందని దీనివలన సింగరేణి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారబోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి తెలంగాణకే వెలుగులు నింపే బొగ్గును రాష్ట్ర ప్రభుత్వం 51% కేంద్ర 49% వాటా ఉన్న సింగరేణికి బ్లాకులను ఎందుకు ప్రైవేటుపరం చేయాలని చూస్తున్నారని ఇది సరైన విధానం కాదని ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం స్పందించి మణుగూరు ఓసి డీసైడ్ బ్లాకును సింగరేణికే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి మీద ప్రత్యక్షంగా పరోక్షంగా గుమస్తాలు ,కోల్ ట్రాన్స్పోర్ట్ ,లారీ ఓనర్స్ బొగ్గుముట ,కార్మికులు పంచర్ షాపులు ,ఇలా ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు పదివేల మంది ఈ సింగరేణి మీద ఆధారపడి జీవనం సాగిస్తున్నారని సింగరేణి కేటాయించి మణుగూరు ఓసి ఎక్స్టెన్షన్ పర్మిషన్ తీసుకురావాలని,లేని పక్షంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, మువ్వ వెంకటేశ్వరరావు, మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, అశ్వాపురం మండల కార్యదర్శి



అనంతనేని సురేష్, బూర్గంపాడు మండల కార్యదర్శి సబ్బా నాగేశ్వరరావు, పినపాక మండల కార్యదర్శి తోగటి కుమార్, కరకగూడెం మండల కార్యదర్శి వంగర సతీష్, జిల్లా సమితి సభ్యులు సోందే కుటుంబరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్, గడ్డం మనోహరాచారి పత్తిపాటి నాగేశ్వరరావు, పేరాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు,మండల సహాయ కార్యదర్శి వేరుపుల నరేష్, పట్టణ సహాయ కార్యదర్శి తోట రమేష్, చింతల దశరథం,ఎస్కే సర్వర్ కొడిమెల సుజాత,ఆధార్ కొత్తపల్లి సీతారాములు ఆదరణ సురేందర్ ,నోముల రవి ,బాడిస సతీష్, బోసెట్టి సంపత్, ముత్తయ్య, బోసెట్టి సంపత్, నియోజకవర్గ పట్టణ మండల కార్యవర్గ సభ్యులు కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు

# హైదరాబాదులో నిర్వహించిన పురపాలక ప్రజా ప్రతినిధుల ప్రత్యేక శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ఇల్లందు మున్సిపల్ పాలక మండలి సభ్యులు.

అక్షర కలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి :-

పౌర సేవలను మరింత వేగం చేయడమే లక్ష్యంగా పట్టణాల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సి.డి.ఎం.ఎ సంయుక్తంగా చేపట్టిన పురపాలక ప్రజాప్రతినిధుల ప్రత్యేక శిక్షణ తరగతులు గచ్చిబౌలిలోని ప్రతిష్ఠాత్మక ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ ఉన్నత స్థాయి శిక్షణ కార్యక్రమానికి ఇల్లందు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ సహా కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. పౌర సేవలను మరింత వేగవంతం చేయడం, పట్టణాల్లో ఆధునిక మౌలిక వసతుల కల్పనను మెరుగుపరచడమే లక్ష్యంగా 'ఎస్సీఐ' ఆడిటోరియంలో నిపుణులు ప్రత్యేక సెషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీల్లో తడి-పొడి చెత్త నిర్వహణ, ప్రతి ఇంటి నుండి క్రమం తప్పకుండా చెత్త సేకరణ , పారిశుధ్య పనుల పర్యవేక్షణపై నిపుణులు విస్తృతంగా అవగాహన కల్పించారు. డి.ఆర్.సి.సి కేంద్రాల్లో చెత్తను శాస్త్రీయంగా వినియోగించి నాణ్యమైన ఎరువులను ఎలా తయారు చేయాలో వివరించారు. పట్టణ ప్రణాళిక, ఆధునిక రహదారులు, కాలువల అభివృద్ధి, మురుగునీరు ఎక్కడికక్కడ నిల్వ లేకుండా చేసే ఇంజనీరింగ్ మెళకువలను ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. మున్సిపల్ స్వయం సమృద్ధిని పెంచే దిశగా వార్డుల వారీగా ఇంటి పన్ను, నీటి పన్ను, వ్యాపార పన్నుల సేకరణను ముమ్మరం చేసే వ్యూహాలపై చర్చించారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వేదికగా నేర్చుకున్న ఆధునిక పాలన పద్ధతులను నూతన టెక్నాలజీని ఇల్లందు పురపాలక సంఘం పరిధిలో అమలు చేసి పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఇల్లందు పాలకవర్గం తెలియజేసింది. ఈ ప్రతిష్ఠాత్మక శిక్షణా



కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర దానియేల్, వైస్ చైర్మన్ పెండేలరాజు , మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్ రావు, వార్డు కౌన్సిలర్లు సైదుమియా, చిల్లావిజయం భారతి, రాధాకమల్ కోర్, గోపగాని రాజు, రేఖ స్వరూప, గండే పద్మ, మెరుగు కార్తీక్, మొగిలి లక్ష్మి, రంప రమ్య, నిరుడు ఉపేంద్ర, సోని బాయి సుదర్శన్ కోరి, ఉల్లింగా విజయలక్ష్మి, ఎం.డి.జాఫర్, నీలపు రమేష్, కొర్లపాటి శివ కిరణ్, కో-ఆప్షన్ సభ్యులు మడుగు సాంబమూర్తి, పత్రే స్వర్ణలత తదితరులు శిక్షణ పొందారు.

## నేరాల ఛేదనలో మరింత కీలకమైన భాధ్యతలు నిర్వర్తించాలి: పోలీస్ కమిషనర్

అక్షర కలం/ ఖమ్మం ఉమ్మడి బ్యూరో:

నేరాల గుర్తింపు విషయంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మరింత సమర్థవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. మంగళవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్..నేరాలు, దొంగతనాలు, దోపిడీలు తదితరాలను గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని, పాత నేరస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సీసీఎస్ పోలీసుల పనితీరును స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నేరాల ఛేదనలో కీలకంగా వ్యవహరించే సీసీఎస్‌ను పటిష్ఠ పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. అంతేకాక ప్రాపర్టీ రికవరీపై సీసీఎస్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వివిధ రకాలైన నేరాల అదుపునకు అందుబాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తు వేగవంతం చేయడానికి క్రైమ్ బృందాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda-508 001 (Telangana) Printed at Pittale Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda 508 001. (Telangana) Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955